www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం  తెలుగు దినపత్రిక

సంపుటి - 3  సంచిక -81  శుక్రవారం 20 జూన్ 2025  ఎడిటర్ : మారేపల్లి అశోక్  పేజిలు -8  వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి  మా అక్షరం-మీ ఆయుధం  తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దు

## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

**కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సిఎం రేవంత్, ఉత్తమ్**



**న్యూఢిల్లీ,జూన్19ప్రజావినికిడి :** బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని,**మిగతా** 2లో...

# బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా

దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో కూడా తెలీదా

బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా

సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు



2లో.

# నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా



2లో.

# కలిసి మాట్లాడుకుందాం

- ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం
- మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం?
- కొత్త ట్రైబ్యునల్‌వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు
- సముద్రంలోకలిసే నీళ్లు వాడుకుంటే అభ్యంతరం ఎందుకు
- అమరావతిలో మీడియా సమావేశంలో ఎపి సిఎం చంద్రబాబు



2లో.



# తెలంగాణ రైజింగ్ భేష్

**సిఎం రేవంత్ రెడ్డికి యూకే మాజీప్రధాని టోనీ బ్లెయిర్ ప్రశంసలు**

**ఢిల్లీలోలెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్నతెలంగాణ, టిబిఐజీసి ప్రతినిధులు**

హైదరాబాద్:**జూన్19ప్రజావినికిడి :**తెలంగాణ రైజింగ్-2047' విజన్ అద్భుతంగా ఉందని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. భారత్ పర్యటనలో ఉన్న టోనీ బ్లెయిర్‌తో ఢిల్లీలో సిఎం రేవంత్‌రెడ్డి గురువారం సమావేశమ య్యారు.**మిగతా** 2లో...

# అమెరికా విద్యార్థి వీసాలు మళ్లీ షురూ..



**వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాల తనిఖీ తప్పనిసరి**

**తనిఖీల కోసం ప్రొఫైళ్లను 'పబ్లిక్' మోడ్‌లో ఉంచుకోవాలని సూచన**

**దేశ భద్రత దృష్ట్యా వ్యక్తుల పూర్తి పరిశీలనకే ఈ చర్య**

**మే నెలాఖరు నుంచి నిలిచిపోయిన వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్**

అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విదేశీ విద్యార్థులకు కీలక అప్‌డేట్. గత కొంతకాలంగా తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్ ప్రక్రియను డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది.**మిగతా** 2లో...



# మెట్రో ఫేజ్2కు అనుమతివ్వండి

పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

2లో.

# సాగురంగంలో ఎఐ వినియోగం

**నెదర్లాండ్ దేశానికి చెందిన ఆరిక్వట్(ఎఆర్ఐక్యూటి) కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**జూన్19ప్రజావినికిడి :** ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చేయూతతో రాష్ట్ర వ్యవసాయరంగాన్ని ఆధుని కీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా గురువారం నెదర్లాండ్ దేశానికి చెందిన ఆరిక్వట్ (ఎఆర్ఐక్యూటి) కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా రైతులకు ఒకేసారి సమాచారాన్ని అందించడం, రైతుల ఫిర్యాదులకు ఏఐ ఆధారంగా తక్షణ సూచనలు, సలహాలు ఇవ్వడం వంటి సేవలు అందించగలమని తెలిపారు. సీజనల్ గా పంటలకు వచ్చే చీడపీడలను మొబైల్ ఫోన్ కెమెరా ద్వారా స్కాన్ చేసి గుర్తించే టెక్నాలజీని తెలంగాణ రాష్ట్రంతో భాగస్వామ్యంగా తీసుకురావడానికి తాము ఆసక్తిగా ఉన్నట్లు వారు వెల్లడించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ నెదర్లాండ్ కంపెనీ ప్రతినిధుల సూచనలు పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఏఐ సాంకేతికతను వెరిఫై చేసిన తర్వాత ప్రభుత్వ పథకాలలో ఏవిధంగా వాటిని సమర్థవంతంగా వినియోగించవచ్చనే అంశంపై అధ్యయనం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి సూచించారు. సమావేశంలో వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# నా జోక్యం లేదు

**భారత్-పాక్ యుద్ధంపై మాట మార్చిన ట్రంప్**

**తానే యుద్ధాన్ని ఆపేశానంటూ తొలుత ట్రంప్ వ్యాఖ్యలు**

**పాక్ ఆర్మీ చీఫ్ తో వాషింగ్టన్‌లో ట్రంప్ ప్రత్యేక సమావేశం**

**మోదీ, మునీర్ సమయస్ఫూర్తితోనే అణు ముప్పు తప్పిందని ట్రంప్ కితాబు**

**జూన్19ప్రజావినికిడి :** గత నెలలో భారత్, పాకిస్థాన్ మధ్య తలెత్తిన తీవ్ర ఉద్రిక్తతల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గంటల వ్యవధిలోనే తన వైఖరిని మార్చుకున్నారు. తొలుత తానే యుద్ధాన్ని ఆపేశానని ప్రకటించిన ఆయన, ఆ తర్వాత ఇరు దేశాలకు చెందిన ఇద్దరు తెలివైన వ్యక్తుల వల్లే అణు యుద్ధం తప్పిందని వ్యాఖ్యానించారు. అయితే, ఈ విషయంలో అమెరికా ఎలాంటి మధ్యవర్తిత్వం వహించలేదని భారత్ స్పష్టం చేసింది.

# కలిసి మాట్లాడుకుందాం

**జూన్19ప్రజావినికిడి :**
ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదని, కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని చంద్రబాబు ప్రశ్నించారు. గురువారం అమరావతి సచివాయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు. మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు.



కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఏపీ, తెలంగాణ ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందామని సూచించారు. గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువగా ఉన్నాయి. కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు తాను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని చంద్రబాబు అన్నారు. సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని మఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. గోదావరిలో నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు.
బనకచర్లతో ఎవరికీ నష్టం లేదు : తెలంగాణ పై భాగంలో ఉందని, కింద ఉన్న ఏపీ నీళ్లు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. సముద్రంలో కలిసే నీళ్లు వాడుకుంటామంటే రాద్ధాంతాలు, అభ్యంతరాలు ఎందుకు అని అడిగారు. తెలంగాణలోనూ ప్రాజెక్టులు కట్టాలని, ప్రజలు, రైతులు అందరూ బాగుండాలని కోరుకుంటాను కానీ ప్రజా ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనవసరంగా గొడవలు చేసి ప్రజలను మభ్యపెట్టొద్దని రెండు రాష్ట్రాల నాయకులకు చంద్రబాబు సూచించారు. బనకచర్లతో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు.కాగా బనకచర్ల ప్రాజెక్ట్ను అడ్డుకునేందుకు మూడు విధాలుగా ముందుకు వెళతామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రధాని సహా కేంద్రమంత్రులను కలిసి దీనిపై అభ్యంతరాలు చెబుతామన్నారు. కిషన్‌రెడ్డి కూడా తమతో కలిసి రావాలన్నారు. నాడు కేసీఆర్, జగన్ కలిసి రాయలసీమకు గోదావరి నీళ్లు తరలిస్తామన్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాలను హరించేలా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా సీఎం రేవంత్ వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా

## సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,**జూన్19ప్రజావినికిడి ::**ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగితే.. అది చేతగాక అడ్డుఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అసలు విషయం మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవిచంద్ర బాగా ఆర్గ్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం
చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు మీద నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజలు చూశారు. గత కొతకాలంగా బనకచర్లను అడ్డుకోండని మేం మాట్లాడితే.. బొడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్టుగా నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడారు. ఆయనకు బహుషా బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది కానీ బేసిన్ల మీద నాలెడ్జ్ లేదని నిన్నటి పీపీటీతో స్పష్టమైపోయింది. పీపీటీ పెట్టి మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో రాష్ట్రం పరువు పోయింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీసం బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారా..? అని రాష్ట్ర ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. సీఎం ఇంత అజ్ఞానంగా ఉంటాడా..? అని దేశం ముందు పరువు పోయే పరిస్థితి వచ్చింది. సీఎంకు, ఉత్తమ్‌కు కనీస జ్ఞానం లేకపోవడం ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంతులేనటువంటి అజ్ఞానంతో, మూర్తీభవించిన మూర్ఖత్వంతో నిన్న మాట్లాడారు. విషాదం ఏంటంటే.. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్ రెడ్డి అడుగుతాడు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు.. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో ఆయనకు తెలియదు. అసలు సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు.? బనకచర్ల మీద ఏపీ ఆరు నెలల నుంచి పని చేస్తూ.. కేంద్ర ఆర్థిక మంత్రికి ఉత్తరాలు రాస్తూ.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కలుస్తూ ముందుకు పోతుంటే.. సీఎం అమాయకంగా బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడుగుతున్నాడు. దీని బట్టి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది అని హరీశ్‌రావు అన్నారు. ÷శివంత్ రెడ్డి లాగా నేను విజ్ఞతను పొగొట్టుకునే వ్యక్తిని కాదు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. సంస్కారం లేని వ్యక్తి. మాట్లాడితే సొల్లు.. ఎదుటి వారిమీద బురద జల్లడం, నోటికొచ్చినట్టు వదరుబోతు తనంతో మాట్లాడడం. మాకేమో కొన్ని ఎథిక్స్ ఉన్నాయి. క్యారెక్టర్‌తో ఉన్నాం. ఉద్యమాలు, పోరాటాల నుంచి వచ్చినోళ్లం.. నీలాగా అడ్డమైన తొక్కుళ్లు తొక్కుకుంటూ వచ్చినోళ్లం కాదు. ఈయనకు బేసిక్స్ తెలియవు.. బేసిన్స్ తెలియవు అని నేను ఉట్టిగా అనలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని సామాన్య రైతును అడిగినా, స్కూల్ పిల్లగాడిని అడిగినా.. గోదావరి మీద కట్టింద్రు అని చెప్తరు. సీఎం రేవంత్‌కు దాని మీద జ్ఞానం లేకపోవడం శోచనీయం. రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏందంటే.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ల గురించి తెలుసుకోవడం. బూతులు మాట్లాడినంత సులువు కాదు.. బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం రేవంత్ రెడ్డి గారు. నీ చిల్లర రాజకీయాలతో నీ అజ్ఞానాన్ని బయట పెట్టుకుని రాష్ట్రం పరువు తీశావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

హైదరాబాద్,**జూన్19ప్రజావినికిడి :**
కాళేశ్వరం వంటి పెద్ద ప్రాజెక్టు నిర్మాణం కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం కట్టారని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కేబినెట్ లో చర్చించకుండా ఏ నిర్ణయం తీసుకోలేదని, ఒక వేళ నిర్ణయం తీసుకున్న కేబినెట్ ఆమోదం
తీసుకుంటారని, తాను బీజేపీ ఎంపీగా కాకుండా నాటి మంత్రిగా చెబుతున్నానని ఎంపీ ఈటెల స్పష్టం చేశారు. కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టు కట్టిన సంఘటన దేశంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించిన ఈటెల ఇలాంటి కీలక అంశాలపై కేబినెట్ ఆమోదం లేకుండా కేసీఆర్ ఎప్పుడు నిర్ణయాలు తీసుకోలేదని, ఆనాడు కేసీఆర్ కేబినెట్లో ఉన్న ముగ్గురు మంత్రులు ఇప్పుడు మీ సీఎం పక్కనే ఉన్నారని, అవసరమైతే వారిని అడిగితే స్పష్టంగా చెప్తారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు.క్యాబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ఈటెల ప్రశ్నించారు.



ఆధారాలు అన్నీ ఇస్తామని స్పష్టం చేశారు. బట్ట కాల్చి మీద వేస్తున్నారని, ప్రతి నిర్ణయం క్యాబినెట్ రాటిఫికేషన్ జరుగుతుందనాఇ, కాళేశ్వరం అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తానని అన్నారు. మీ శాఖలో ఏ నిర్ణయం తీసుకోవాలనుకున్నా క్యాబినెట్ లో పెట్టండి అని కెసిఆర్ చెప్పే వారని, ఇది నిజం కాదంటే తాను దేనికైనా సిద్ధమని ఈటెల సవాల్ విసిరారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలని, ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకుని సంపాదించడాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు నిధులు నియామకాల కోసం సాగిందని, తాను జైళ్లకు పోయిన, రక్తం చిందించి పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది. ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా ? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదని, జలయజ్ఞంలో ప్రాణహిత చేవెళ్ల 5 ఏళ్లలో పూర్తి చేసే ప్రాజెక్ట్ కదా ? ఎందుకు చేయలేదని నిలదీశారు.కమిషన్ త్వరగా పూర్తి చేసి అవినీతి నిగ్గ తేల్చాలని, బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుందన్నారు. బిజెపి ప్రాజెక్టులు కట్టడానికి వ్యతిరేకం కాదని, అధికారం అడ్డం పెట్టుకుని టెండర్ లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని, ఎటిఎంగా మార్చుకున్న కల్చర్ ను తప్పు పడుతున్నామని స్పష్టం చేశారు. దమ్ముంటే రిపోర్ట్ మీద చర్యలు తీసుకోవాలని, కుంగి పిల్లర్లు రిపేరు చేసి నీళ్లు ఇవ్వాలని, అవినీతి చేసిన వారిని వదలపెట్టవద్దన్నారు. బనకచర్లలో కూడా తననుబంధనం చేయాలని చూస్తున్నారని, పోతిరెడ్డిపాడు పేరుతో అన్యాయంగా మన నీళ్లను తీసుకుని పోతుంటే దుర్మార్గం అని చెప్పి పులిబిడ్డలా కొట్లాడింది తానేనని, రాజశేఖర్ రెడ్డితో కొట్లాడి జెండాకు ఎక్కింది నేను%ా%అవి ఎక్కడికీ పోవు..ఇప్పుడు బదనం చేయాలని చూస్తే ప్రజలు నమ్మరని ఈటెల స్పష్టం చేశారు.

# మెట్రో ఫేజ్2కు అనుమతివ్వండి

హైదరాబాద్,**జూన్19ప్రజావినికిడి :**
మెట్రో ఫేజ్-2కు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌తో ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-%××% అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి సిఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని సిఎం



రేవంత్ వివరించారు. మెట్రో ఫేజ్-%××% సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటురహదారులపై రద్దీ తగ్గుతుందని సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌తో తెలిపారు. పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డిపిఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రికి సిఎం గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-%××% ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమ తులు ఇప్పించాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపిలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఎపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండి ఎన్‌విఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దు

(మొదటి పేజి తరువాయి)
గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# అమెరికా విద్యార్థి వీసాలు మళ్లీ షురూ..

(మొదటి పేజి తరువాయి)
అయితే, ఈసారి వీసా దరఖాస్తులతో పాటు దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలను తప్పనిసరిగా పరిశీలించనున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది.ఈ కొత్త నిబంధనపై విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ, "ఈ సోషల్ మీడియా తనిఖీ ద్వారా మా దేశంలోకి ప్రవేశించే ప్రతి వ్యక్తిని సమగ్రంగా పరిశీలించడానికి వీలు కలుగుతుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ప్రొఫైళ్ల ప్రైవసీ సెట్టింగ్స్‌ను 'పబ్లిక్'గా మార్చుకోవాల్సి ఉంటుంది" అని తెలిపారు.
ఈ ఏడాది మే నెలాఖరు నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లలో కొత్తగా విద్యార్థి వీసాలకు దరఖాస్తు చేసుకునేవారి ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీ ప్రక్రియలో భాగంగా సోషల్ మీడియా ఖాతాల పరిశీలనకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నందునే ఈ విరామం తీసుకున్నామని అప్పట్లో విదేశాంగ శాఖ పేర్కొంది. తాజాగా ఈ 'సోషల్ మీడియా వెట్టింగ్'ను తప్పనిసరి చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల ప్రక్రియను పునరుద్ధరించింది.

# తెలంగాణ రైజింగ్ భేష్

(మొదటి పేజి తరువాయి)
ఈ సందర్భంగా తెలంగాణలో రైతులు, యువత, మహిళలు వంటి విభిన్న వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి టోనీబ్లెయిర్‌తో తెలియజేశారు. మానవ అభివృద్ధి సూచికల్లో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సిఎం రేవంత్ వెల్లడించారు. పట్టణ, పట్టణ శివారు, గ్రామీణ ప్రాంతాల వారీగా తాము అమలు చేయబోయే సూక్ష్మ ప్రణాళికను యూకే మాజీ ప్రధానమంత్రికి సిఎం తెలియజేశారు.'తెలంగాణ రైజింగ్ 2047' ముఖ్య అంశాలను తెలియజే స్తూ, ఈ విజన్‌ను 2025, డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వ రెండో వార్షికోత్సవం సందర్భంగా ప్రజలకు వెల్లడించనున్నట్లు సిఎం తెలిపారు. సుస్థిరాభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక ఉందని టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ వంటి ప్రాజెక్టులపై టోనీబ్లెయిర్ ఆసక్తి చూపారు. ఇరు నేతలు గంటకుపైగా సమావేశమైన అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన, అమల్లో భాగస్వామ్యానికి తెలంగాణ ప్రభుత్వం, టిబిఐజిసి ప్రతినిధులు ఉద్దేశ పత్రాన్ని (లెటర్ ఆఫ్ ఇంటెంట్)ను పరస్పరం మార్చుకున్నారు.1997 నుంచి -2007ల మధ్య పదేళ్ల పాటు యూకేకు ప్రధానమంత్రిగా, సుదీర్ఘకాలం ఇంగ్లాడ్ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించిన టోనీ బ్లెయిర్ రాజకీయాల నుంచి తప్పుకున్న తర్వాత ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లోని నాయకులకు విజన్, వ్యూహరచన వాటి అమలుకు సహకరించాలనే ఉద్దేశంతో టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టిబిఐజిసి)ను స్థాపించారు. ఈ సమావేశంలో నీటి పారుదల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపిలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎపి జితేందర్ రెడ్డి, రాష్ట్ర పారిశ్రామిక, పెట్టుబడుల విభాగం సిఈఓ జయేశ్ రంజన్, పారిశ్రామిక, వాణిజ్య విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, టిబిఐజిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

## మోడీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్

హైదరాబాద్**జూన్19ప్రజావినికిడి :**
భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు.

# రాహుల్ ఒత్తిడి వల్లే కేంద్రం కులగణన

## మంత్రి పొన్నం ప్రభాకర్.. గాంధీభవన్‌లో రాహుల్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్, **జూన్ 19 ప్రజావినికిడి :**రాహుల్‌గాంధీ ఒత్తిడి మేరకే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణనకు ఒప్పుకొని గెజిట్ విడుదల చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాబోయే తరానికి రాహుల్‌గాంధీ ఒక దిక్సూచి లాంటి వారని ఆయన కొనియాడారు. గాంధీభవన్‌లో గురువారం రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో పార్టీ నేతలు, కార్యకర్తలు రాహుల్‌గాంధీ భారీ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. భారీ కేక్‌ను కట్ చేసి.. బాణా సంచా కాల్చుతూ సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించిందని చెప్పారు.దేశ ప్రజల హితం కోసమే రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. నిజాయితీ, ధైర్యం, రాజ్యాంగ విలువలతో ముందడుగేస్తూ.. సామాన్యుల ఆకాంక్షలకు గొంతుకగా నిలుస్తోన్న ప్రజానాయకుడు రాహుల్ గాంధీ అని టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ అన్నారు. రాహుల్‌గాంధీ జన్మదినం.. ఆయనకు ఆరోగ్యం, ఆయుష్షు, మరిన్ని విజయాలను తీసుకురావాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 20 జూన్ 2025

# తెలంగాణ అభివృద్ధిలో కేంద్రానిదే పై చేయి

● గత 11 ఏళ్లలో బీఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు..నామ్ కే వాస్తే..

● దోచుకోవడంలో ఉన్న శ్రద్ధ పాలనపై లేదు.. ● 11 ఏళ్లలో కేంద్రం అద్భుతాలు చేసింది..

● కొందుర్గులో రచ్చబండ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ఘాటు వ్యాఖ్యలు..



**ప్రజావినికిడి,(కొందుర్గు):** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నరేంద్ర మోడీ 11 సంవత్సరాల అమృతకాల సుపరిపాలనను ప్రజలకు తెలియజేసేందుకు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన రచ్చబండ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,11 సంవత్సరాల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశానికి అనేక రకాలైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి దేశానికి స్వర్ణ యుగాన్ని తెచ్చింది అన్నారు.తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వము కీలక పాత్ర పోషిస్తుందని, గత 11 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, కాంగ్రెస్లు దోచుకోవడమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తూ 'నామ్ కే వాస్తే'గా నడుస్తున్నాయని దుయ్యబట్టారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల లో ఎవరు ఊహించని విధంగా దేశంలో అద్భుతమైన సుపరిపాలనను అందించి దేశాన్ని వికసిత భారత్ గా మలిచేందుకు అనేక రకాలైన చట్టాలను తయారు చేసిందని అన్నారు.స్వచ్ఛభారత్ మిషన్ కింద 12 కోట్ల టాయిలెట్ల నిర్మాణము,ఉజ్వల పథకం కింద 10 కోట్ల ఉచిత సిలిండర్ పంపిణీ, ఉచిత బియ్యం పంపిణీ, భీమా సేవలు,డిజిటల్ ఇండియా లో భాగంగా అందరికీ అకౌంట్లు, రోడ్లు,రైల్వేల అభివృద్ధి, ఉచిత కరోనా టీకాలు, ఆయుష్మాన్ భారత్, ఆవాస్ యోజన కింద అందరికీ పక్కా ఇండ్లు, ఇంటింటికి కులాయి నీళ్లు,విద్యుత్ వ్యవస్థ బలోపేతం,కిసాన్ సమ్మాన్ నిధి,ఫసలు బీమా యోజన, పంటలకు మద్దతు ధరల పెంపు,కాశ్మీర్ 370 ఆర్టికల్ తొలగింపు,ముస్లిం మహిళల రక్షణ కోసం త్రిపుల్ తలాక్ చట్టం, రామ మందిర నిర్మాణం,మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్,రక్షణ రంగ బలోపేతము,బలమైన అంతర్జాతీయ సంబంధాలు,ఎస్సీ, ఎస్టీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం కోసం అనేక రకాలైన చట్టాలను తీసుకువచ్చి తద్వారా 2047వ సంవత్సరం వరకు ప్రపంచంలో అగ్రగామి దేశంగా భారత్ ను నిలిపేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మయ్య గౌడ్, శివారెడ్డి,కొమరబండ శ్రీశైలం,బలవంత రెడ్డి, పసుపుల ప్రశాంత్, బోయ అశోక్, మల్చలం మురళి, వంశీకృష్ణ, కురుమయ్య, చంద్రశేఖర్ చారి, సురేష్,సున్నాల అంజయ్య,కార్తీక్ యాదవ్,సిద్దు, రామచంద్రయ్య, రఘునాథ్ రెడ్డి, చంద్రశేఖర్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు జమ చేయాలి

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను వినతి పత్రం సమర్పించిన మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి..**



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):** జిల్లాలోని 9 మండలాలకు చెందిన రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లాలో 9 మండలాలకు రైతు భరోసా నిధులు ఇంకా జమ కాలేదు కావున వెంటనే వాటిపై స్పందించి రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయవలసిందిగా మనవి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మురళిందర్ రెడ్డి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బూర్కుంట సతీష్ ,శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మంచర్ల మోహన్ రావు,షాపూర్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ,గౌస్ బాయ్ మరియు ఇతరులు పాల్గొనడం జరిగింది బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ కూడా రైతుల సమస్యలపై స్పందిస్తుంది అని ఈ సందర్భంగా సబితాఇంద్ర రెడ్డి తెలియజేయడం జరిగింది..

# స్వంత ఖర్చులతో గుంతల రోడ్డుపై డస్ట్ మిక్సింగ్ అబివృద్ధికి కదిలిన యువకులు..







ప్రజావినికిడి,(వనపర్తి): జిల్లా మదనాపురం మండలంలోని ఎర్రగట్టు నుండి అజ్జకొల్లు గ్రామం వరకు బీటీ రోడ్డును వేయాలని అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టింపు లేకుండా పోయిందని గ్రామానికి చెందిన వాహనదారులు,ప్రజలు వాపోయారు.వారి బాధలను చూసిన గ్రామ యువకులు కావలి అశోక్ కుమార్,గ్రామ ఆటో యూనియన్ వ్యక్తులు సొంత ఖర్చులను వెచ్చించి ఎర్రగట్టు నుండి అజ్జకొల్లు వరకు రోడ్డుపై ఉన్న గుంతలలో కొన్ని కిలో మీటర్ల మేర వరకు డస్ట్,చిప్స్,మిక్సింగ్ కలిపి వేశారు.గత 5 నెలల కింద కూడా యువకులు కలిసి గుంతలను మట్టితో పూడ్చినప్పటికీ ఇటీవల పడిన వర్షాలకు మట్టి కొట్టుకుపోయి మళ్ళీ రోడ్డుపై గుంతలు పడ్డాయి.దీంతో గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవడంతో వారి వేదనను గ్రహించిన గ్రామ యువకులు గురువారం నాడు గుంతలు పూడ్చారు. కార్యక్రమంలో గ్రామ యువకులు కావలి అశోక్ కుమార్,షేక్ అశోక్,లక్ష్మణ్,ఆటో డ్రైవర్లు అశోక్, శ్రీను, గుగ్గిల బాలకృష్ణ, రాంచందర్,బోయ రాజు,శివ,బి. మహేష్,విష్ణు,స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట మండలంలో ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

**షాపుల్లో రికార్డులు సక్రమంగా ఉన్నట్లు వ్యవసాయ అధికారి శిరీష స్పష్టం..**

**రైతుల్లో నమ్మకాన్ని పెంచే దిశగా వ్యవసాయ శాఖ చర్యలు..**



ప్రజావినికిడి,(కేశంపేట): కేశంపేట మండల కేంద్రములో రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు,సరఫరా చేయాలని లక్ష్యంగా కేశంపేట మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులపై మండల వ్యవసాయ అధికారి శిరీష ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో షాపుల లైసెన్సు వివరాలు, స్టాక్ రిజిస్టర్లు,ధరల పట్టికలు,బిల్లుల జాబితాలు,గిడ్డంగుల్లో నిల్వలు వంటి కీలక అంశాలను సమీక్షించారు. అదేవిధంగా రైతులు నాణ్యమైన విత్తనాలను వాడాలని నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# అర్హులకే ఇండ్లు ఇవ్వండి,

● తహసిల్దార్, ఎంపీడీవోలకు బిజెపి నాయకుల విజ్ఞప్తి

**కాంగ్రెస్ ఏకపక్షంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ సరికాదు**

**అర్హులకు ఇండ్లు వచ్చేదాకా బిజెపి పోరాడుతుంది బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య**




ప్రజావినికిడి,(షాద్ నగర్ ):రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో మండల తహసిల్దార్,ఎంపీడీవో కు ఇందిరమ్మ ఇండ్లలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న చట్ట వ్యతిరేక విధానాలను అరికట్టాలని విజ్ఞాపన పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబాయ్య మాట్లాడుతూ, గూడులేని నిజమైన పేదలకు ఇండ్లు కట్టించాలనే సంకల్పంతో ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వేలకోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి పంపిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము తమ అనుయాయులకు ఇండ్లు కట్టబెట్టడం సరికాదని అన్నారు. గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించి, వారికే ఇండ్ల కేటాయింపు జరగాలని,అర్హులకు ఇండ్ల కేటాయింపు జరిగే వరకు భారతీయ జనతా పార్టీ పోరాడుతుందని హెచ్చరించారు.ఇండ్ల కేటాయింపులో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని లేనిపక్షంలో ఇట్టి విషయంపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మయ్య గౌడ్, గుండేటి శివారెడ్డి మంగన్న బలవంత రెడ్డి,కొమరమండ శ్రీశైలం,పసుపుల ప్రశాంత్,బోయ అశోక్, మల్చలం మురళి, వంశీకృష్ణ, కురుమయ్య,సున్నాల అంజయ్య,సురేష్, సిద్దు,ఎల్లయ్య , మహేష్,కార్తీక్ యాదవ్, రామచంద్రయ్య, రఘునాథ్ రెడ్డి, చంద్రశేఖర్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## చైన్ మెన్ ల కనుసైగల్లో

# అక్రమ నిర్మాణాలు.?

● బాధ్యతలు మరిచిన ఇంచార్జ్ ఏసిపి బాల శ్రీనివాస్..

● సికింద్రాబాద్ సర్కిల్లో చైన్ మెన్ల వసూళ్లు దందా నా.?

● సికింద్రాబాద్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలదే రాజ్యం..

● ఎన్ని ఫిర్యాదులు చేసిన స్పందించని జెడ్ సి,డిసి..

● జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు సిబ్బంది..





**ప్రజావినికిడి,(సీతాఫలామండి):**
సికింద్రాబాద్ నియోజకవర్గం లోనిసీతాఫలమండి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతోంది. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు దర్శనమివ్వడంతో ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. అసలు సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులు డ్యూటీ చేస్తున్నారా.? అవినీతికి పాల్పడుతున్నారా.? అన్నదానిపై అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు స్థానికులు. ఇన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయంటే అధికారులు సిబ్బంది డ్యూటీ నీ పక్కనే పెట్టి అక్రమ నిర్మాణాలను చేయించడమే డ్యూటీగా చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. పూర్తిస్థాయి ఎసిపి లేకపోవడంతో ఇంచార్జ్ ఏసిపి గా బాల శ్రీనివాస్ విధులు నిర్వహిస్తూ అసలు సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై స్పందించడం మానివేశారని ఇదే అదనుగా అక్రమ నిర్మాణదారులు భారీగా అక్రమ నిర్మాణాలు చేసుకుంటూ చైన్ మెన్ లకు భారీ నజరానా ఇస్తూ అవినీతి లక్ష్యంగా సిబ్బంది అధికారులు జిహెచ్ఎంసి ఆదాయానికి గండికొడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. శ్రీనివాస్ నగర్ కాలనీలో పక్కింటి నెంబర్ 11%-3-% 384/2/23 శ్రీ హర్ష హై స్కూల్ ఎదురు వీధిలో భారీ అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణం జరుగుతుంటే ఇప్పటివరకు నోటీసులు జారీచేసి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక అధికారులకు భారీగా మామూళ్ళు అందాయని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావు,జోనల్ కమిషనర్ రవి కిరణ్ ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### చైన్ మెన్ ల సహకారంతోనే

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చైన్ మెన్ లు దశాబ్దాలుగా పాతుకుపోవడంతో వాళ్లు చెప్పిందే వేదం అన్నట్లుగా మారింది ఇక్కడ పరిస్థితి. బిల్డర్లకు పూర్తిగా సహకరిస్తూ కోర్టు స్టేలు ఇప్పిస్తూ అక్రమ నిర్మాణాలను పెంచి పోషిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారని శ్రీనివాస నగర్ కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల వెనుక చైన్ మెన్ హస్తము ఉందని స్థానికులు మండిపడుతున్నారు. చైన్ మెన్ ల అవినీతి అక్రమాలపై జోనల్ కమిషనర్ రవికిరణ్ సీరియస్ గా స్పందించకపోవడంతో వాళ్లు ఆడిందే ఆటగా పాడిందే పాటగా అక్రమ నిర్మాణాల జోరు సాగుతోంది.చైన్ మెన్ లు భారీగా అవినీతికి పాల్పడడం వలనే అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని ఇన్చార్జి ఏసిపి బాల శ్రీనివాస్ పట్టించుకోరు, సెక్షన్ ఆఫీసర్ సెలవు పై ఉన్నారు ఇక చైన్ మెన్ లు ఏది చెబితే అదే అన్నట్లుగా మారింది సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం పరిస్థితి. ఇప్పటికైన జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్న అధికారులపై చైన్ మెన్ లపై చర్యలు తీసుకోవాలని పూర్తిస్థాయి ఏసీపీని కేటాయించాలని సికింద్రాబాద్ సర్కిల్ ప్రజలు కోరుతున్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే

## పాఠశాలల యొక్క మొదటి ప్రాధాన్యతై ఉండాలి..

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి..**
**దీపికా మెమోరియల్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవం..**
**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే పాఠశాలల యొక్క మొదటి ప్రాధాన్యతై ఉండాలని నాణ్యమైన విద్యా బోధన విధానము ద్వారానే విద్యార్థులు వారు నిర్దేశించుకున్న లక్ష్యాలకు చేరువైతారని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో దీపిక మెమోరియల్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యాజమాన్యం ఇందిరా డానియల్, జిమ్మి,మాజీ కౌన్సిలర్ బీఎస్ సుధీర్, తుప్పుడు నరసింహ,నరేందర్,దినేష్ సాగర్,శ్రీకాంత్ గౌడ్,సుధీర్, మధు,జిజో జాన్సన్, అజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఇదా మీ సంస్కారం..

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహం..

**వాళ్లు చిల్లరగాళ్ల కన్న అధ్వానం..**

**వ్యక్తిగత జీవితాల్లో వచ్చేవారిని ఉరితీయాలి..**

**చిల్లరగాళ్ళ కన్నా కేటీఆర్ మాటలు దారుణం..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
దేశంలో ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ స్వాతంత్రాలను నాశనం చేస్తూ, వ్యక్తిగత జీవితాల్లోకి ప్రవేశించి స్వార్ధ రాజకీయాలకు తెరతీసి ప్రజా జీవితాలను భంగం చేస్తున్న వారిని ప్రభుత్వం ఉరితీయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎంతో దుర్మార్గమైనదని ఇదేనా వారి సంస్కారమని ప్రశ్నించారు.
దీనిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ జోక్యం చేసుకోబోదని తేల్చి చెప్పారు.చట్టం ప్రకారమే నిందితులు ఎవరైనా ఎంత పెద్ద వారైనా సరే ప్రభుత్వం వదిలిపెట్టబోదని ఎమ్మెల్యే శంకర్ హెచ్చరించారు.తమ ప్రభుత్వానికి ఎవరిపై వ్యక్తిగతంగా కక్ష సాధింపులు ఉండవని ఆయన పేర్కొన్నారు.
ఏదైనా చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటారని అన్నారు.ఫోన్ టాపింగ్ అంత దుర్మార్గం మరొకటి ఉండదని ఇది పెద్ద నీచమైన సంస్కృతి అని అన్నారు.ప్రజలు ఎంతో నమ్మి విశ్వాసంతో పార్టీల చేతుల్లో ప్రభుత్వాలను పెడతానని ప్రజలను కాపాడాల్సిన పాలకులే దుర్మార్గులు అయితే ప్రజలకు దిక్కెవరని ఇలాంటి చిల్లర పనులు చేసేవారిని ఉరితీయాలని ఎమ్మెల్యే కరాకండిగా చెప్పారు.రోడ్డుపై ఉండే చిల్లర గాళ్ల కన్నా అధ్వానంగా గత పాలకులు వివరించారని ఇలాంటి నిజమైన దుర్మార్గ సంస్కృతిని ఎవరు ఉపేక్షించబోరని ఎమ్మెల్యే అన్నారు. మనం తప్ప మరొకరు పాలించకూడదన్న శాడిజం, అహంకారంతో ప్రజల ఫోన్లను ట్యాపింగ్ చేసి చివరకు వారు తవ్వుకున్న గోతిలోనే పడ్డారని అన్నారు.

**పదేళ్లు పాలించి ఆ చిల్లర భాష ఏంటి**
పదేళ్లు పరిపాలన సాగించి ఇప్పుడు ప్రజలు మెచ్చని విధంగా చిల్లర భాషను వాడడం అవివేకం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేటీఆర్ తీరుపై ధ్వజమెత్తారు.రోడ్లపై చిల్లర గాళ్ళ కన్నా అధ్వానంగా కేటీఆర్ మాట్లాడుతున్నారని ఘాటుగా విమర్శించారు.చేసిన తప్పులు కప్పిపుచ్చుకునే విధంగా కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడుతున్న చిల్లర భాషను చూస్తే ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. చేసిన తప్పుడు పనులకు ప్రజలు గద్దెను దించి కూర్చోబెడితే ఇంకా అతనిలో మార్పు రాకపోవడం విచారకరమన్నారు. ఇలాంటి చిల్లర భాషలకు త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు స్వార్ధ రాజకీయాలను కక్ష సాధింపులను ప్రోత్సహించదని నిష్పక్షపాతమైన పాలనను కొనసాగుతుందని గుర్తు చేశారు.కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పై దౌర్జన్యం చేసి ఆయన బెడ్ రూమ్ లోకి వెళ్లి మరీ పోలీసులు లాక్కొచ్చారని,ఆ తర్వాత ఎన్నో నిర్బంధాలు జైలు చూపించారని, అదేవిధంగా ప్రస్తుత కేంద్ర మంత్రి బండి సంజయ్ పట్ల కూడా అదే విధంగా వ్యవహరించారని, ప్రొఫెసర్ కోదండరాం లాంటి వారి ఇండ్ల కిటికీలను తలుపులను పగులగొట్టి మరి పోలీసులు అరాచకం సృష్టించారని,ఇంకా మరెందరో ప్రతిపక్ష విపక్ష నాయకులు కార్యకర్తల పట్ల అక్రమ కేసులు విధించి జైలు పాలు చేశారని కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ విధంగా వ్యవహరించబోరని అన్నారు.తప్పులు చేసిన వారు చట్టపరంగానే శిక్షించబడతారని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే శంకర్ ధీమా వ్యక్తం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి చెన్నయ్య జంగా నరసింహా యాదవ్, మాజీ జెడ్పిటిసి పి వెంకట్రాంరెడ్డి, పురుషోత్తం రెడ్డి శ్రీకాంత్ రెడ్డి బాలరాజ్ గౌడ్ చంద్రశేఖర్ జమ్రుద్ ఖాన్ ఇబ్రహీం మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, బసవమప్ప,జాంగారి రవి,వర్ల ఐటీఐరాజు, కొత్తపేట ఉస్మాన్, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. గులాబీ కండువాలేసి బౌ..బౌ అంటే ప్రజావ్యతిరేకత కాదు..!**

**అర్హత ప్రకారమే అందరికీ ఇందిరమ్మ ఇండ్లు..? రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోండి**

**రాళ్లు రప్పలు భూస్వాములకు రైతు భరోసా ఉండదు.. సన్న బియ్యం, ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్, ఉచిత బస్సు మరెన్నో సంక్షేమాలు**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
గులాబీ కండువాలు వేసుకుని బౌ బౌ అని మొరిగితే అది ప్రజా వ్యతిరేకత కాదని..ప్రజలు చాలా తెలివిపరులని ఎప్పుడు ఏం చేయాలో వాళ్లకు తెలుసని ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలని ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజా పాలన సంక్షేమం ఆగబోదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. ప్రజలను ఆర్థిక సంపన్నులను చేసేందుకు చేపడుతున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిరాటకంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో దూర దృష్టితో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల ఫలాలు నిరుపేద ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుతున్నాయని అన్నారు.ఇటీవల కాలంలో ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం నిర్మాణాలు చేపడుతుండడం గ్రామాల్లో ఒక పండగ వాతావరణాన్ని సృష్టించిందని అన్నారు.అర్హత గల వారందరికీ ఇందిరమ్మ ఇల్లు వస్తాయని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంట్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్,రైతులకు భరోసా,రుణమాఫీ తదితర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా సాగుకు ఉపయోగకరమైన భూములకు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుందని స్పష్టం చేశారు.రాళ్లు రప్పలు వందలాది ఎకరాలు ఉన్న కార్పొరేట్ భూములకు భూస్వాములకు రైతు భరోసా ఇవ్వబోదని మరోసారి స్పష్టం చేశారు.షాద్ నగర్ నియోజకవర్గంలో 56,000 మంది రైతులకు 120 గ్రామాల్లో 38 కోట్ల పైసలకు రూపాయలు రైతు భరోసా కింద జమ అయ్యాయని ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వం ఏ మంచి పని చేసినా కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శలు గుప్పించారు.మెడలో గులాబీ కండువాలు వేసుకొని బౌ బౌమని అర్చినంత మాత్రాన నిజం నిజం గానే ఉంటుందని అసత్యం కాదని ఎద్దేవా చేశారు. వాస్తవాలను క్షేత్రస్థాయిలో ప్రజలు గమనిస్తారని అన్నారు. రైతందానికి చిత్తశుద్ధితో సేవలు అందిస్తున్నామని అన్నారు.రుణమాఫీ అంశాల్లో కూడా కొన్ని సాంకేతిక కారణాలు రైతుల కుటుంబ సమస్యల కారణాల వల్ల కొందరికి మాత్రమే రుణమాఫీ చేరలేదని వాటిని కూడా అనేక సందర్భాలు సర్వే చేసి దానిని కూడా ఫైనల్ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకట్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు కృష్ణారెడ్డి,జంగా నరసింహా యాదవ్, రఘు నాయక్, బాలరాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రెడ్డి,అగ్గనుర్ విశ్వం, జమృత్ ఖాన్, ఆగ్గనూర్ బస్వమప్ప, ఇబ్రహీం,మహిళా నేత హర్ష,దంగు శ్రీనివాస్ యాదవ్,జాకరం శేఖర్,అందె మోహన్, సోలిపూర్,శ్రీశైలం గౌడ్,పురుషోత్తం రెడ్డి, మురళి మోహన్ అప్పీ, కొమ్ము కృష్ణ, ఆంజనేయులు, బాధేపల్లి సిద్దార్థ, జాంగారి రవి, మాధవులు యాదవ్, మసూద్ ఖాన్,ఖాదర్ ఘోరీ,పులి మామిడి రాజేష్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరక్టర్ కరుణాకర్,మల్లేష్, వెంకట్ రెడ్డి,నల్లమోని శ్రీధర్,ఖదీర్,చిల్క మర్రి రవీందర్ రెడ్డి, గోపాల్ నాయక్,కొత్త పేట ఉస్మాన్,పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి,మధుర పూర్ శ్రీనివాస్,జయ ప్రకాష్ జెపి,కొప్పూనుర్ ప్రవీణ్,డాకం మనీష్,జగదీష్,చిన్న, రమేష్,నాగి సాయిలు, బస్వమ,మంగ మధు, మంగ అశోక్,మార్గం రాజేష్,గంగనమోని సత్యయ్య,కత్తి చంద్రశేఖర్ అప్ప, శంకర్, చందూలాల్,మంచిర్యల అశోక్,రోమియో రమేష్,మహబూబ్, మల్లేష్,శంకర్ గౌడ్, ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు 2500 ఎప్పుడు ఇస్తారు..?

**రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి.. బుద్దుల జంగయ్య ప్రశ్న..**



**ప్రజావినికిడి,(కేశంపేట):**
కేశంపేట మండల పరిధిలోని నిడ్డవెల్లి గ్రామం గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల స్థాయి సమావేశాం మండల నాయకులు లాలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు పేద మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇంటి ఖర్చులకోసం ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పాలక కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ హామీని పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు ఇప్పటికే 6 గ్యారంటీలు సక్రమంగా అమలు కాక పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని 2500 హామీ హామిగానే మిగిలిందని అది ఎప్పుడు అమలు పరుస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు సాధ్యంగాని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం నేడు ఖజానాలో డబ్బుల్లేవని ప్రజల ముందు చెప్పడం సిగ్గుచేటు అన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ హామీ కూడ నత్త నడకనే అమలవుతుంది తప్ప హటాహసంగా అభివృద్ధి పదంలో ఏ ఒక్క హామీ అమలవుతలేదని ఆయన విమర్శించారు వెంటనే 2500 రూపాయలు పేద మహిళల అకౌంట్లో వెయ్యాలని లేనియెడల పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు నరేంద్ర మోడీ బిజెపిప్రభుత్వం వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలను విస్మరిస్తున్నారని ఉపాధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ నేటికీ రాకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు ప్రతి సంవత్సరం ఉపాధి హామీ పనిలో భాగంగా హరితహారం పేరా రోడ్ల పొంటి మొక్కలు నాటుతున్నారు కానీ పోదేన లేక చాలావరకు మొక్కలు చనిపోతా ఉన్నాయి. రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నట్టుగా ఉందని చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికే పెట్టిన మొక్కలు ఔటికి పోదెన ఉంటే నేడు పెద్ద చెట్లుగా మారి నీడనిచేవని ఆ పని ఎందుకు చేయలేకపోతున్నారు ప్రభుత్వం అధికారులు సమాధానం చెప్పాలని అడిగారు ఉపాధి హామీ నిధులను దారి మళ్లించి హరితహారానికి నర్సరీలకు కేటాయింపులు చేసి ఖర్చు చేస్తున్నారని పని చేసిన పస్తులు ఉంటున్న ఉపాదిహమి కూలీలకు కూలి డబ్బులు మాత్రం రావడం లేదని అన్నారు ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల 85 వేల కోట్ల రూపాయలు కేటాయించి 200 రోజులు పనులు కల్పించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలీ 700 ఇవ్వాలని ఆయన కేంద్ర బిజెపినరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా వై దామోదర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా లాలయ్య ఉపాధ్యక్షులుగా జయమ్మ చేన్నమ్మ కార్యదర్శులుగా మల్లేష్ శంకర్ కోశాధికారిగా లక్ష్మమ్మలతో పాటు కమిటీ సభ్యులుగా మరో 7 మందిని ఎన్నుకోవడం జరిగింది అని ఆయన తెలిపారు.

## ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ నూతన సీఈఓగా ఉదయ్ కుమార్



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ నూతన సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన పి.ఉదయ్ కుమార్ (ఐఏఎస్)ను ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య, ఉపాధ్యక్షులు సుమన్, హైదరాబాద్ అధ్యక్షులు రాజు, ఇతర ఆరోగ్య మి త్రాలు కలసి సీఈఓకు పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య రాష్ట్రంలోని ఆరోగ్యమిత్రాల సమస్యలను సీఈఓకు వివరించారు. సానుకూలంగా స్పందించిన సీఈఓ త్వరలోనే మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు.

## డైరీ ఫామ్‌లో కూలీగా వెళ్లిన చెక్కల శ్రీనివాస్ అదృశ్యం

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు**



**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 19,**
రాజేంద్రనగర్ శంషాబాద్ మండల కేంద్రం నర్కుడ గ్రామం లో చెక్కల శ్రీనివాస్ నర్కుడ గ్రామంలోని అమ్మపల్లి ఆలయం పక్కన ఉన్న డైరీ ఫామ్‌లో కూలీగా పనిచేస్తూ అక్కడే నివసిస్తున్నాడు. ఫిర్యాదుదారుడి సోదరుడు చెక్కల శ్రీనివాస్ అప్పుడప్పుడు తన స్వస్థలమైన చెక్కలోనిగూడెం గ్రామానికి వస్తూవుండేవాడు. మూడు నెలల క్రితం అతని సోదరుడు చెక్కల శ్రీనివాస్ ఫిర్యాదుదారుడి వివాహం కోసం చెక్కలోనిగూడెం గ్రామానికి వచ్చి 10 రోజులు అక్కడే ఉన్నాడు.10 రోజుల తర్వాత అతని సోదరుడు శ్రీనివాస్ డైరీ ఫామ్‌లో తన రోజువారీ పని కోసం నర్కుడ గ్రామానికి వెళ్లాడు. ఫిర్యాదుదారుడి సోదరుడు శ్రీనివాస్ అప్పుడప్పుడు అతనితో ఫోన్‌లో మాట్లాడుతుంటాడు. 17.06.2025న సాయంత్రం 05:00 గంటలకు డైరీ ఫామ్ యజమాని లింగం రామారావు ఫిర్యాదుదారుడికి ఫోన్ చేసి తన సోదరుడు శ్రీనివాస్ 17.06.2025న ఉదయం 8:00 గంటలకు ఆవులు గేదెలను మేపడానికి బయటికి వెళ్ళాడు, ఇప్పటివరకు తిరిగి రాలేదు అని,తన సోదరుడు మీ గ్రామానికి వచ్చాడా అని అడిగినప్పుడు, ఫిర్యాదుదారుడు నా సోదరుడు మా గ్రామానికి రాలేదని చెప్పాడు.సమాచారం అందుకున్న ఫిర్యాదుదారుడు వెంటనే నర్కుడ గ్రామానికి వచ్చి చూడగా అతని సోదరుడు శ్రీనివాస్ నిజంగానే కనిపించలేదు. అప్పుడు ఫిర్యాదుదారుడు లింగం రామారావు ఇద్దరూ చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల ఇళ్లలో అతని సోదరుడు శ్రీనివాస్ కోసం వెతికారు కానీ అతని జాడ దొరకలేదు. మిస్సింగ్ అయిన ఫిర్యాదుదారుడి అన్న చామన ఛాయ రంగు లో వుంటాడు అని అతను బ్ల్యూ కలర్ షర్ట్,ప్యాంట్ అలాగే బ్లాక్ కలర్ స్వెటర్ దరించినడు అతను తెలుగు మాట్లాడుతాడు అని తెలిపి.ఇప్పటివరకు, ఫిర్యాదుదారుడు అతని అన్న చెక్కల శ్రీనివాస్ కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ తెలియకపోవడం తో గురువారం రోజు ఫిర్యాదుదారుడు పి ఎస్ కివచ్చి చట్ట ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించాడు.ఈ విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## చిన్న చిన్న వ్యాపారాలు పై మున్సిపల్ అధికారుల ప్రతాపం ఏంటి..

**మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మైలార్ దేవ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్..**



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జూన్ 19,**చిన్న చిన్న వ్యాపారాలు పై మున్సిపల్ అధికారుల ప్రతాపం ఏంటి అని మున్సిపల్ అధికారులను మైలార్ దేవ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలనా లో భాగంగా చదువుకున్న విద్యార్థులు అలాగే నిరుపేదలు అప్పు చేసి ఏ పని లేక చిన్న చిత్క చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలన్ని పోషించుకుంటున్న తరుణంలో మున్సిపల్ అధికారులు తోడేళ్ల లాగా జెసిబిలు పోలీసుల బందోబస్తు తో విద్యార్థుల వ్యాపారాల సముదాయలపై కూల్చి వెయడం తో స్థానికులు సమాచారం ఇవ్వడం తో మైలార్ దేవ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి అక్కడికి వెళ్లి అధికారులను ప్రశ్నించడం జరిగింది. మహిపిల్ హోటల్ ఇండియన్ బేకరీ చోటే బాయ్ బోడే బాయ్ ఇలాంటి స్థానిక ప్రజా ప్రతినిధుల కమర్షియల్ బిల్డింగ్లు కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా నిరుపేదల వ్యాపారాలపై మున్సిపల్ అధికారుల దౌర్జన్యం ఏమిటని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు.మహిపిల్ హోటల్,ఇండియన్ బేకరీ దుర్గా నగర్ చౌరస్తా గణేష్ నగర్ చౌరస్తా యూటర్న్ వద్ద స్థానిక ప్రజా ప్రతినిధుల ఇండ్ల ముందు ప్రతిరోజు రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు అపిన్నప్పుడు అధికారులకు గాని ట్రాఫిక్ సిబ్బందికి కనిపించడం లేదా ఆయన ప్రశ్నించారు.



## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన

### శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్..

**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 19,**



బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతిభారత రాజ్యాంగ రక్షకుడు భావి భారత ప్రధాని,రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయండి జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు నరేందర్ సంజయ్ యాదవ్ మున్సిపాలిటీ అధ్యక్షులు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి బొబ్బిలి శేఖర్, కౌన్సిలర్ లు మాక్యూర్ శ్రీకాంత్,తాజ్ బాబా మహేందర్ ముదిరాజ్, ఎంపీటీసీ అశోక్,సర్పంచ్ లు లింగం యాదవ్, జగన్నాధం,నజీర్ భాయ్ చందు యాదవ్,మీట్టు లింగం గౌడ్,రవీందర్ నాయక్, రవి నాయక్, చింతబాయ్ లింగామయ్య,ఉమా మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అక్రమ్,శ్రీధర్,సంజు గణేష్,మని అభి పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నానరు.

## హైదరాబాద్‌లో 3,169 కోట్ల విలువైన

### "ది కాస్కేడ్స్ నియోపోలిస్" మెగా ప్రాజెక్ట్ ప్రారంభం..




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** జీహెచ్ఆర్ ఇన్‌ఫ్రా,లక్ష్మీ ఇన్‌ఫ్రా, అర్బన్‌బ్లాక్స్ రియాలిటీల ఉమ్మడి భాగస్వామ్య సంస్థ జీహెచ్ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా ఎల్ఎల్పి హైదరాబాద్‌లో ది కాస్కేడ్స్ నియోపోలిస్ పేరిట ?3,169 కోట్ల లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. 63 అంతస్తుల ఐదు టవర్లుగా,217 మీటర్ల ఎత్తుతో రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక నిర్మాణం 2030 నాటికి పూర్తి చేయనున్నట్లు ప్రకటించారు. 7.34 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్రాజెక్ట్‌లో 1,189 అపార్ట్‌మెంట్లు,10 ట్రిపుల్ పెంట్‌హౌస్‌లు, 7-అంతస్తుల సౌకర్య కాంప్లెక్స్,50,000 చదరపు అడుగుల క్లబ్‌హౌస్,స్కై లాంజ్, ఇన్ఫినిటీ పూల్, హెలిప్యాడ్లు,స్కై బ్రిడ్జిలు ఉంటాయి. యుహెచ్ఏ లండన్, కూపర్స్ హిల్ (సింగపూర్),బురో హాపోల్డ్ (యుకె) వంటి ప్రపంచ స్థాయి డిజైన్ కన్సల్టెంట్లు దీన్ని రూపకల్పన చేశారు. స్మార్ట్ హోమ్ ఆటోమేషన్, పర్యావరణ అనుకూలత, విలాసవంతమైన జీవనశైలి లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ రూపొందించబడింది. వర్షపు నీటి సంరక్షణ, సౌర శక్తి వినియోగం, గాలి శుద్ధీకరణ వ్యవస్థలతో పర్యావరణ హితానికి ప్రాధాన్యత ఇచ్చారు. వెల్ ఐ జి బి సి ప్లాటినం ప్రీ-సర్టిఫికేషన్‌లకు అర్హత సాధించాలన్నది లక్ష్యంగా ఉంది. ఎస్‌బీఐ నుంచి రూ. 900 కోట్ల నిధులతో, అన్ని చట్టపరమైన అనుమతులతో, సమయపాలనతో, విశ్వసనీయతతో అభివృద్ధి చేస్తామని భాగస్వాములు కార్తీష్ రెడ్డి,లక్ష్మీ నారాయణ జి. శరత్ తెలిపారు. ఇది జీవనానికి మించిన అనుభూతిని అందించేందుకు రూపొందించబడింది అని వారు వ్యాఖ్యానించారు.

## శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** గురువారంరోజు మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీ నందు ఉన్న శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, అమ్మవారి కృప అందరిపై ఉండాలని కోరారు. ఈ కాలనీ నందు ప్రధాన సమస్యలు పూర్తి చేయడం జరిగిందని,మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,నాగార్జున రెడ్డి,యనాల కృష్ణరెడ్డి,కాలనీవాసులు మోహన్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,యాదగిరి రెడ్డి,వెంకటేశ్వర్లు,కొండారెడ్డి,మధుసూదన్ రెడ్డి,ప్రసాద్,జంగారెడ్డి,కృష్ణ రెడ్డి,సంధ్య,కళ్యాణి,మంజుల పాల్గొన్నారు.

# దత్తత పేరుతో వాసాలమర్రిని ఆగం చేసిన కేసీఆర్

### కేసీఆర్ బాధితులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను స్వయంగా అందజేసిన మంత్రి పొంగులేటి.






**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
వాసాలమర్రి గ్రామాన్ని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగమాగం చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గఅన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా వాసాలమర్రిలో అర్హులైన 205 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంత్రి మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు.
నాడు గ్రామస్తులతో కేసీఆర్ సంహపంక్తి భోజనం చేసి,ఆగవ్వ అనే వృద్ధురాలిని పక్కన కూర్చోబెట్టుకొని ఇల్లు కట్టిస్తానని ఇచ్చిన హామీ నెరవేర్చలేదని ఇప్పుడు ఆగవ్వ మాటల్లోనే వింటుంటే ఎంతో బాధ కలిగిందన్నారు. ఆగవ్వ చెప్పినట్టు కేసీఆర్ చేసిన పచ్చి మోసం బట్టబయలు అయ్యిందని అన్నారు. కేసీఆర్ మాటలు



యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమవారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నమ్మి ఆగవ్వతో పాటు వాసాలమర్రి గ్రామస్తులందరూ ఆగమమయ్యారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.
ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వాసాలమర్రిని అన్ని విధాలుగా ఆదుకుంటూ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేస్తుందన్నారు. వాసాలమర్రి లాగానే ఇండ్లు ఇస్తామంటూ బొమ్మను చూపి ఓట్లు వేయించుకున్న కేసీఆర్ ఏ ఒక్క ఊరికి ఇండ్లు ఇవ్వకుండా రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని 8 లక్షల కోట్లకు పైగా అప్పుల ఊబిలో ముంచితే ప ప్రభుత్వం అసలు, మిత్తి రూ. 6500 కోట్లు ప్రతి నెలా చెల్లిస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్నివున్నా ఇచ్చిన హామీల మేరకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి ఇంటి గుమ్మానికి చేరుస్తుందని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణపనులు మొదలు పెట్టడానికి డబ్బులు కూడా లేవని ఆగవ్వ చెప్పడంతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెంటనే లక్ష రూపాయలు అందజేశారు. తక్షణమే ముగ్గు పోసి పనులు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్ పర్సన్ బండ్రు శోభారాణి,జిల్లా కలెక్టర్,సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బనకచర్లపై రాజకీయచిచ్చు!

**ప్రజావినికిడి ,(హైదరాబాద్):**
బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్ళీ వివాదం రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమిసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయల సీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అనేది వృధాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైన నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఎపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరయినా రైతులు, ప్రజలు ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృధాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన ఆనకట్ట వృధాగా పోయింది. కేవలం కమిషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగగానే మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిబిసి సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత అద్భుతంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినేట్ అనుమతితోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యయహారంలో చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల అనుసంధానంపై రగడను బీఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరసబెట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగించుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బీఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభకోణం బీఆర్ఎస్ పార్టీ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో వ్యూహాత్మకంగా బిఆర్ఎస్ బరితెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ



విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై దుమ్మెత్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసుకుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. ఈ నీటిని పూర్తిగా ఎలా నిలువరించాలో ఆలోచన చేయాలి. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లు కిందకు వస్తేనే ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకొనే వీలుంటుంది. అప్పుడే బనకచర్లకు నీరు వెళుతుంది. అంతే తప్ప సముద్రంలోకి వెళ్లదు. ఈ ఆలోచన మంచిదే. మహారాష్ట్ర కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తితేనే శ్రీరామ్‌సాగర్‌కు నీళ్లు వస్తున్నాయి. గోదావరి నదిలో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి ప్రాజెక్టులు కట్టుకొంటే పై నుంచి అవసరమైన మేరకు నీళ్లు రాకుంటే అవి వృధాగా ఉండాల్సిందే. బనకచర్ల ద్వారా వృధానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించాలి. అంతేతప్ప తాత్సారం చేయరాదు. చోద్యం చూడరాదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటివాటాల వివాదం అపరిష్కృతంగా ఉంది. కృష్ణా విషయంలో తరచూ కీచులాటలు తప్పడం లేదు. ఒకవేళ బనకచర్ల సాకారం అయితే కృష్ణాపై ఒత్తిడి తగ్గుతుంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1486.85 టీఎంసీల్లో 957.85 టీఎంసీల నీళ్లు తమవని తెలంగాణ చెబుతున్నది. ఇదే నిజమైతే...ఈ నీటిని నిలవచేయడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలి. ట్రిబ్యునల్ నియామకమైతే దాని ముందు తన వాటాను గురించి వాదించవచ్చు. ప్రస్తుతం తను చెబుతున్న వాటా మేరకు కొన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఆమోదం కోసం కృషి చేస్తున్నది. తెలంగాణ కూడా గోదావరి జలాలను ఒడిసిపట్టే ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఇక్కడి నుంచి నీరు కిందికి పోతేనే వారి ప్రయత్నం ఫలిస్తుంది. ఎగువ రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులపై సాధారణంగా దిగువ రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతాయి. ఎందుకంటే దిగువన ఉన్న తమకు నీరు వస్తుందో రాదో అన్న భయం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ , బాబ్లీ ప్రాజెక్టులు ఇలా కట్టినవే. దీంతో కృష్ణా గోదవరుల్లో సకాలంలో నీరు రావడం లేదు. ఎగువన భారీ వర్షాలు పడి, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తేనే కృష్ణమ్మ గలగలలు వినిపిస్తాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రాజెక్టులు కడితే ఎపికి నష్టం తప్ప, ఎపి ప్రాజెక్టులు కడితే తెలంగాణకు నష్టం ఉండబోదు. పోలవరం వల్ల వరద ముంపు ఉందంటున్న తెలంగాణ నేతలు, దానినీరు మరింతగా రాకుండా కిందకు వెళితే మంచిదే అన్న విషయం ఆలోచించడం లేదు. దిగువన ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు కట్టుకొంటే ఎగువన వుండే తెలంగాణకు ఏ విధంగా నష్టం కలుగుతుందో బిఆర్ఎస్ నేత హరీష్ రావు చెప్పాలి. రాయలసీమకు నీళ్లు పారిద్దామన్న కెసిఆర్ ఈ పంచాయితీపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోగా ఏటా అపారమైన వరదనీరు వెల్లువెత్తుతుంది. ఈ వరదనీటిని వాడుకొనేందుకే గోదావరిపై బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేస్తున్నారు. ఈ వివాదం జటిలం కావడానికి బిఆర్ఎస్ కారణం తప్ప మరొకరు కాదు. దీంతో పాటు జగన్మోహన్‌రెడ్డి కూడా బాధ్యులే. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణ జలాలు పంపకానికి తోడు, గోదావరి జలాల వాటాలు తేల్చేందుకు ట్రిబ్యునల్ వేయాలని తీర్మానం చేశారు. అయితే కృష్ణ జలాల ట్రిబ్యునల్ కోసమే కేసీఆర్ పట్టుబట్టారు. దానితో బీజేపీ 2023 ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం కృష్ణా ట్రిబ్యునల్ వేసింది. కానీ గోదావరి ట్రిబ్యునల్ ఇంతవరకు వేయలేదు. కేసీఆర్ లాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రం వెంట పడలేదు. సంవత్సరం గడచిపోయినా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా గోదావరి ట్రిబ్యునల్‌పై అంత పట్టుదలగా లేదు. గోదావరి ట్రిబ్యునల్ నియామకమై ఎవరి వాటాలు ఎంతో తేలిపోయి ఉంటే, ఇప్పుడు గోదావరి బనకచర్ల అనుసంధానంపై తెలంగాణ వ్యతిరేకించే అవకాశం ఉండేది కాదు. పైగా ఏ నదీ పరీవాహక ప్రాంతంలోనైనా చిట్టచివరన వుండే రాష్ట్రానికి మిగులుతో పాటు వరద జలాలపై హక్కులు లభిస్తాయి. ఇది గుర్తిస్తే మంచిది

# వైఫల్యాలు, మోసాలతో కూటమి పాలన

**ఏడాది కూటమి పాలనపై పోరాడుతున్నాం**

**డైవర్షన్‌లో భాగంగానే నేతలపై కేసులతో వేధింపులు**

**వెన్నుపోటు దినంతో నిరసన తెలిపాం**

**కర్ఫ్యూ పరిస్థితుల మధ్య రెంటపాళ్ల పర్యటన**

**బాబుకు వెన్నుపోటు రాజకీయాలు తప్ప మరోటి తెలియవు**

**ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలకు మోసం**

**మ్యానిఫెస్టోపై ఇంటింటికి వెళ్లి ప్రజల ముందే నిలదీస్తాం**

**మీడియా సమావేశంలో జగన్ వెల్లడి**



అమరావతి,**జూన్19ప్రజావినికిడి :**
ఏపీలో ఏడాదిగా కూటమి పాలనలో.. టీడీపీ, ఎల్లో మీడియాతో యుద్ధం చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతలు,పాలన వైఫల్యాలు, మోసాల మధ్య చంద్రబాబు పాలన కొనసాగుతోందన్నారు. గురువారం తాడే పల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడారు. చంద్రబాబు అరాచక పాలనకు వ్యతిరేకంగా జూన్4న ప్రజలు, వైఎస్సార్‌పీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేశారు. టీడీపీ నేతలు, పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు రెంటపాళ్ల వెళ్లా. కర్ఫ్యూలాంటి పరిస్థితుల మధ్య నా రెంటపాళ్ల పర్యటన జరిగింది. అయినా విజయవంతమైంది. మా పార్టీ శ్రేణుల్ని పరామర్శిస్తే తప్పా? మొన్నటి పొదిలి పర్యటనలో 40వేల మందిపై రాళ్లేసే ప్రయత్నం చేశారు. రైతులు సంయమనం పాటించారు. అయినా కేసులు పెట్టారు. రైతుల సమస్యల గురించి ఎవరూ మాట్లాడకూడదు. సంఘీభావం తెలపకూడదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎందుకు భయపడు తున్నారు. ఓ టీవీ ఛానెల్‌లో చంద్రబాబు అహంకార మాటలు వినండి. ప్రతిపక్షంను భూస్థాపితం చేస్తారట. ప్రశ్నిస్తున్న వ్యక్తిని భూస్థాపితం చేస్తారా?. ఏడాది కాలంలోనే ఎన్నడూ లేని విధంగా ప్రజల్లో చంద్రబాబు పాలనపై అసహనం పెరిగింది. ఆ అసహనాన్ని డైవర్ట్ చేస్తూ వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులపై, నేతలపై కేసులు పెడుతున్నారు. టాపిక్ డైవర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. మద్యం కేసులో అక్రమ అరెస్టులు జరుగుతున్నాయి. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. చెవిరెడ్డి అరెస్ట్ నిజంగా అశ్చర్యకరం. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వాలని గన్‌మెన్‌ను బలవంతం చేశారు. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వనందుకు గన్‌మెన్‌పై దాడి కూడా చేశారు. తనపై జరిగిన దాడిని గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రపతి, గవర్నర్, డీజీపీకి గన్‌మెన్ లేఖ రాశారు. మరో గన్‌మెన్‌ను ప్రలోభాలకు గురిచేసి వారికి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇప్పించుకున్నారు. చెవిరెడ్డితో పాటు ఆయన కొడుకును కేసులో ఇరికించారు. సొంత నియోజవకర్గంలో గెలవలేని వ్యక్తి. చంద్రగిరిలో ఇబ్బంది ఉండకూడదనే చెవిరెడ్డిని అరెస్ట్ చేశారు. తప్పుడు కేసులో పిన్నెల్లిని అరెస్ట్ చేశారు. మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారు. సుప్రీంకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకొచ్చాం. మళ్లీ తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. సురేష్ భార్యపైనా కేసులు పెట్టారు. వల్లభనేని వంశీపై 11 కేసులు పెట్టారు. జోగి రమేష్ కొడుకు, కాకాణిపై తప్పుడు కేసులు. కృష్ణమోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్‌రెడ్డిపైనా అక్రమ కేసులు పెట్టారు. కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డి, పేర్నినాని, వైవి సుబ్బారెడ్డి,ఆయన కుమారుడిపై తప్పుడు కేసులు. దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే ఆర్కే,అంబటి రాంబాబు, విడదల రజినిపై తప్పుడు కేసులు దళిత ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పైనా అక్రమ కేసులు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిపై, ఉషశ్రీచరణ్, తోపుదుర్తి ప్రకాష్, గోరంట్ల మాధవ్‌పై కేసులు. ఇలా వైఎస్సార్‌సీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఏం పాపం చేశారు? ఏం చేశారని కొమ్మినేనిని అరెస్ట్ చేశారు?టీవీ డిబెట్‌లో అనలిస్ట్ మాటలకు కొమ్మినేనికి ఏం సంబంధం? గతంలో కేఎస్ఆర్ ఉద్యోగాన్ని చంద్రబాబు ఊడగొట్టిం చారు. కేఎస్ఆర్ అరెస్ట్ అక్రమమేనన్న సుప్రీంకోర్టు.. తనకున్న విచక్షణాధికారాల్ని ఉపయోగించి ఆయన్ను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలించింది. సుప్రీం కోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టులాంటిదని జగన్ అన్నారు. ప్రజల కోసం ఆలోచన చేసిన ప్రభుత్వం మాది. 32లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చాం. 22 లక్షల ఇళ్లను మంజూరు చేసి 10లక్షల ఇళు పూర్తి చేశాం. చట్టం చేసి మరి నామినేటెడ్ పదవుల్లో మహిళలకు అవకాశం కల్పించాం. మహిళలపై ఎవరికి గౌరవం ఉంది?. మహిళలంటే చంద్రబాబుకు గౌరవం లేదు. వెన్నుపోటు పొడవటంలో చంద్రబాబుకు ఆయనే సాటి అంటూ విమర్శించారు. 5వేల కోట్లు కరెంట్ బిల్లుల బాదుడు,గవర్నమెంట్ స్కూళ్లు కాలేజీ కాలేజీల్ని నిర్వీర్యం చేశాడు. ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల్లో ఫీజుల పేరిట బాదుడే బాదుడే. రేషన్ వెహికల్స్ వాహనాల్ని తీసేశాడు. రేషన్ ద్వారా ఇచ్చే పప్పు దాన్యాల్ని ఎగనామం పెట్టాడు. ఫలితంగా పప్పు దాన్యాల రేట్లు పెంచి బాదుడే బాదుడు. కొత్త ఉద్యోగాలు ఇవ్వాల్సింది పోయి.. సుమారు 3లక్షలపై చీలూకు ఉద్యోగాల్ని తొలగించారు. పంటలకు సరైన మద్దతు లేదు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఏమైనా ఒరిగిందా అంటే? అదీ లేదు. వచ్చీ రాగానే పీఆర్సీ అన్నారు. పీఆర్సీని ఆపేశారు. ఈ జులై 1వ తారీఖుతో కలిసి నాలుగు డీఏ ఇవ్వాలి. ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన 20 వేలకోట్ల వరకు ఆపేశారు. చంద్రబాబు తాను అబద్ధమాడుతూ.. తానెప్పుడూ ప్రభుత్వ ఆస్తుల్ని తాకట్టు పెట్టడం లేదన్నాడు. మద్యం ఆదాయం తాకట్టుపెట్టడం లేదు. కానీ 4-4-2025 నాడు విడుదల చేసిన జీవో 69 కింద ఏపీఎండీసీ కింద 436 మినరల్ ప్రాజెక్టును తాకట్టు పెట్టారు. వాటి విలువ 191,000 కోట్లు అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోను అందరూ రెడీగా పెట్టుకోవాలి. చంద్రబాబు తన పాలన గురించి తెలుసుకునేందుకు మీ ఇంటికి ఎమ్మెల్యేలు, ఇతర నేతల్ని పంపిస్తున్నారు. నేతలు వచ్చినప్పుడు మ్యానిఫెస్టో, బాబష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో బాండును అందించారు. ఆ బాండు, ఎన్నికల మ్యానిఫెస్టో చూపిస్తూ ఎంత వరకు ఎన్నికల హామీలు నెరవేర్చారో అడగండి. అప్పుడైనా చంద్రబాబుకు ఎన్నికల హామీలు నెరవేర్చుతారో చూడాలి. ఒకవేళ మీ వద్ద 'బాబు మ్యానిఫెస్టోని గుర్తు తెచ్చుకుంటూ' అనే పేరుతో చంద్రబాబు మ్యానిఫెస్టోను డౌన్‌లోడ్ చేసుకునేలా క్యూఆర్ కోడ్‌ను వైఎస్సార్‌సీపీ అందుబాటులోకి తెస్తుంది' అని అన్నారు. ప్రభుత్వంపై ఫైట్ చేయండి. రాష్ట్ర ప్రజల తరుపున వైఎస్సార్‌సీపీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# నేరస్థులను ప్రోత్సహిస్తారా

## జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు నాయుడు

**రౌడీలు, గూండాలకు విగ్రహాలు పెడతారా**

**యోగాను డైవర్ట్ చేయడానికి ఇంత రౌడీయిజమా**

**నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి**

**చట్టం తనపని తాను చేసుకు పోతుంది**

**మేము ఎక్కడా జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు**

**రఫ్ఫా రఫ్ఫా అంటూ రౌడీయిజం చేస్తామంటే చూస్తూ ఊరుకోవాలా**



అమరావతి**జూన్19ప్రజావినికిడి** :ఓ వైపు యోగా జరుగుతుంటే.. మరోవైపు వైసీపీ శ్రేణులు రప్పా రప్పా అంటున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. చంపండి.. నరకండి.. అని ఎవరైనా అంటారా అని ప్రశ్నించారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని నిలదీశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఇరుకు వీధుల్లో మీటింగ్‌లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడతారా అని సీఎం చంద్రబాబు అడిగారు. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతారా అని ఫైర్ అయ్యారు. ఏపీలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా అని ప్రశ్నించారు. నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. తాము ఎవరినీ టార్గెట్ చేయడం లేదు.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. రౌడీయిజం చేసేవారిని, చట్టాన్ని ఉల్లంఘించేవారిని వదిలేయాలా అని నిలదీశారు. ఒక్కసారి ఉన్మాదులుగా మారితే వారిని మార్చగలమా అన్నారు. భవిష్యత్‌ను తీర్చిదిద్దే నాయకుల గురించి ప్రజలు ఆలోచించాలని కోరారు సీఎం చంద్రబాబు. 'కొందరికి క్రైమ్ కూడా అలవాటు అయిపోయింది. అంతా యోగా చేస్తే పబ్లిక్ అటెన్షన్ డైవర్ట్ చేయాలని ఇలాంటివి చేస్తున్నారు. ఇప్పుడు రప్పా రప్పా అంటున్నారు. గంగమ్మ జాతరలో పొట్టేలు నరికినట్లుగా నరికేస్తాం అంటున్నారు. ఒకప్పుడు చెడ్డ లక్షణాలు ఉన్న వ్యక్తిని రాజకీయాల్లో దూరం పెట్టేవారు. ఇప్పుడు వారినే వెనకేసుకుని తిరుగుతున్నారు. మేము ఎప్పుడైనా పోలీసులు వద్దంటే నిబంధనలకు విరుద్ధంగా వెళ్లామా. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, అత్యాచారాలు చేసే వారికి విగ్రహాలు పెడుతున్నారు. ఏపీలో గంజాయి చాలా వరకు కంట్రోల్ చేశాం. గంజాయి, డ్రగ్స్ అరికట్టడానికి ఈగల్ టీం ఏర్పాటు చేశాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అరాచకాలు జరిగాయి. తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది. మీరు మారాలి.. లేకుంటే ప్రజలు మార్చాలి. వైసీపీ నేతలు సమాజానికే పెద్ద సమస్యగా మారిపోయారు. అన్ని నేరాల్లో వాళ్లే ఉంటున్నారు.. మళ్లీ రాజకీయం చేస్తున్నారు. ప్రశాంతంగా ఉండే కుప్పంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శా. వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. వైసీపీ నేతల వాహనం ఢీకొని చనిపోతే పట్టించుకోరా. రౌడీయిజం చేయాలని అందరినీ ప్రోత్సహిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఏపీ మొత్తం ఒక మంచి పని చేస్తే వైసీపీ నేతలు మాత్రం నేరాలకు పాల్పడుతున్నారు. నేరస్థుల మెంటాలిటీ అలానే ఉంటుంది. ఇష్టానుసారం వ్యవహరిస్తే చట్టం ఊరుకోదు. విచిత్రమైన మనస్తత్వం ఉన్నవాళ్లు అలా మాట్లాడుతారు. ఆయన చేసిన పనులను చూసి జనం ఆ తీర్పు ఇచ్చారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన నిమిత్తం 3 కార్లు, 100 మంది జనానికి మాత్రమే ఏపీ పోలీసులు అనుమతి ఇచ్చారు. అంతకంటే ఎక్కువమంది ఎలా వెళ్తారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాకు అనుమతులు ఇచ్చారా. 2029లో ఎన్నికలు ఉంటాయి.. ఇప్పుడు నీ వెంట వచ్చిన జనాన్ని చూసి మేము ఎందుకు భయపడతాం. అప్పటికీ నీ ఆటలు ఎలా సాగుతాయనేది చూస్తాం. మీ భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రాష్ట్ర నాయకుడిని ఎన్నుకునేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉండాలి. ప్రజలు అడిగితే మేము సమాధానం చెబుతాం. కానీ మా నేతలను వైసీపీ శ్రేణులు నిలదీస్తే తాట తీస్తాను .. ఇందులో సందేహం లేదు. నీ వాహనాలు ఢీ కొట్టి ఒకరు చనిపోతే ఎందుకు పరామర్శించవు. బెట్టింగ్ ప్రాణానికి ఉన్న విలువ నీ వాహనం ఢీకొట్టి చనిపోయిన వారి ప్రాణానికి లేదా. నన్ను, వైజాగ్, తిరుపతిలో ఆపితే నేను దౌర్జన్యం చేశానా. 40 వేల మందిని పొదిలిలో ఎందుకు పోగేశావ్. నువ్వు పొగాకు వేలం కేంద్రానికి 40 వేల మందిని ఎలా తీసుకెళ్తావు. కుప్పంలో జరిగిన సంఘటనకు నేను సిగ్గు పడుతున్నాను. శాంతి భద్రతలు ప్రభుత్వానికి చాలా ముఖ్యం. చంపడం కూడా సినిమాల్లో చూపిస్తారు... వాటిని చూసి నేను బయట చంపుతానంటే ఎలా అని' సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

# జస్టిస్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు

## నిజమేనని తేల్చిన ముగ్గురు సభ్యుల ప్యానెల్



న్యూఢిల్లీ,:**జూన్19ప్రజావినికిడి :**
జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో డబ్బు బయటపడిన మాట నిజమేనని తేలింది. ఇల్లు కాలిన సమయంలో డబ్బుల కట్టలను గుర్తించారు. ఈ క్రమంలో ఇది వాస్తమే అని ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నిర్ధారించింది. ఆయన దిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వేళ అధికారిక నివాసంలో పెద్ద సంఖ్యలో కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు. దీనిపై ప్యానెల్ తాజాగా 60 పేజీల నివేదిక ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 14న దిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఇది నిజమేనని ధ్రువీకరించిన త్రిసభ్య కమిటీ సంబంధిత నివేదికను సుప్రీంకోర్టుకు అందించింది. ఇందులో 30 తుగ్లక్ క్రిసెంట్ రోడ్డులోని న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో నోట్ల కట్టలను గుర్తించడం వాస్తవమేనని పేర్కొంది. దీనికి ఆ సొమ్ములున్న స్టోరూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని అభిప్రాయపడింది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు వెల్లడించింది. అక్కడ అగ్నిప్రమాదంలో దగ్ధమైన నోట్లను మార్చి 15వ తేదీ తెల్లవారుజామున అక్కడినుంచి తొలగించడమే దీనికి బలమైన సాక్ష్యమని వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబసభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. తమకు లభించిన ఎలక్ట్రానిక్, ప్రత్యక్ష ఆధారాలను దృష్టిలో ఉంచుకొని సీజేఐ ఆరోపణలు నిజమేనని తేలుతోందని నివేదిక వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని అభిప్రాయపడింది. జస్టిస్ వర్మపై దర్యాప్తులో భాగంగా 10 రోజులపాటు 55 మంది సాక్షులను విచారించారు. వారి వాంగ్మూలాలను వీడియోలో చిత్రీకరించారు. ఈ వ్యవహారంలో జస్టిస్ వర్మ కుమార్తె దియా, ఆయన ప్రైవేటు కార్యదర్శి రాజేందర్‌సింగ్ కార్కి తదితరులను కూడా ప్యానెల్ విచారించింది. అగ్నిమాపక సిబ్బంది తమ నివేదికలో నోట్ల వివరాలు నమోదు చేయకుండా రాజేందర్‌సింగ్ అడ్డుకొన్నట్లు తెలిసింది. కానీ, ఆ ఆరోపణలను ఆయన తిరస్కరించారు.

# మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

## విదేశీ బాషలను దూరం పెట్టే రోజులూ వస్తాయి

## పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అమిత్ షా వ్యాఖ్య




న్యూఢిల్లీ,**జూన్19ప్రజావినికిడి :**
మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మాతృభాషలోనే దీనిని అర్థం చేసుకోగలమని అన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి మూలాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

# తిరుమలలో ఆర్టీసీ ఉచిత బస్సులు

## ప్రారంభించిన టిటిడి అదనపు ఇవో వెంకయ్య చౌదరి




తిరుమల,: **జూన్19ప్రజావినికిడి :** తిరుమలలో శ్రీవారి రథాలకు తోడు ఉచితంగా ఆర్టీసీ బస్సులను నడుపనుంది. భక్తులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రి సర్కిల్ వద్ద గురువారం ఆయన జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. తిరుమలలో భక్తుల నుంచి ప్రైవేటు వాహనాల వారు అధికంగా డబ్బులు వసూలు చేయడాన్ని అరికట్టేందుకు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా తిప్పాలని ఏపీఎస్ ఆర్టీసీని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం.. తిరుమలలో బస్సులను ఉచితంగా నడిపేందుకు ముందుకు రావడం హర్షించదగ్గ విషమయన్నారు. ఇందుకు ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో శ్రీవారి ధర్మ రథాలు తిరిగే మార్గంలోనే ఆర్టీసీ బస్సులు తిరుగుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి భక్తులను ఉచితంగా చేరవేస్తాయని వెల్లడించారు.

# నెట్స్‌లో గాయపడిన కరుణ్ నాయర్

## తొలి టెస్ట్‌కు దూరమయ్యే అవకాశాలు



ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ ప్రారంభానికి ముందే టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ కరుణ్ నాయర్ నెట్స్‌లో గాయపడినట్లు తెలుస్తోంది. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రసిధ్ కృష్ణ వేసిన బంతి కరుణ్ నాయర్‌కు బలంగా తాకినట్లు సమాచారం. దీంతో అతని పక్కటెముకలకు గాయమైందని వార్తలు వస్తున్నాయి. ఈ గాయం ధాటికి అతను ఇబ్బంది పడ్డాడని, ఆ తర్వాత మరోసారి బ్యాటింగ్ చేశాడని తెలుస్తోంది. అయితే గాయం తీవ్రత ఎక్కువైతే అతను తొలి టెస్ట్‌కు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి.ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో టీమిండియాకు కరుణ్ నాయర్ చాలా కీలకం. అతనికి కూడా ఈ సిరీస్ చాలా ముఖ్యం. 8 ఏళ్ల తర్వాత అతను మళ్లీ టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. కరుణ్ నాయర్ చివరిసారిగా 2017లో టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఈ మధ్య దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించిన కరుణ్ నాయర్.. సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో టీమిండియా పిలుపును అందుకున్నాడు.కౌంటీ క్రికెట్ ఆడిన అనుభవం కూడా ఉండటంతో సెలెక్టర్లు అతనికి అవకాశం ఇచ్చారు. 2023, 2024 కౌంటీ ఛాంపియన్‌షిప్ సీజన్లలో నార్తంప్టన్ షైర్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 10 మ్యాచ్‌ల్లో 736 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ కూడా ఉంది. రంజీ ట్రోఫీలో విదర్భ తరఫున 16 ఇన్నింగ్స్‌ల్లో 863 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలతో పాటు రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. విజయ్ హజారే ట్రోఫీలో 8 ఇన్నింగ్స్‌ల్లో 779 పరుగులు చేశాడు.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ 6 ఇన్నింగ్స్‌ల్లో 255 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శనతో ఐపీఎల్ 2025 సీజన్‌లో కూడా అవకాశం అందుకున్న కరుణ్ నాయర్.. మెరుగైన ప్రదర్శన చేశాడు. ఇంగ్లండ్ పర్యటనలో భారత్-ఏ తరఫున ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంచరీ సాధించి సూపర్ జోష్‌లో ఉన్నాడు. లీడ్స్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌లో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేయాలంటే.. కరుణ్ నాయర్ ఆడటం కీలకం. ఈ క్రమంలోనే అతని గాయం వార్తలు అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

# ఐదో నెంబర్లోనే బ్యాటింగ్ కు దిగుతా

## వికెట్ కీపర్, వైస్ కెప్టెన్ రిషభ్ పంత్



ప్రతిష్టాత్మక ఇంగ్లాండ్ తో ఐదు టెస్టుల సిరీస్ కు భారత్ సిద్ధమైంది. ఇక్కడికి చాలా రోజుల కిందటే చేరుకున్న భారత్.. తన సన్నాహకాలు ప్రారంభించింది. ఇప్పటికే ఇక్కడ కొన్ని ప్రాక్టీస్ మ్యాచ్ లు కూడా ఆడింది. అయితే అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారత ప్లేయింగ్ లెవన్ పై కాస్త స్పష్టత వచ్చింది. తాజాగా భారత విధ్వంసక వికెట్ కీపర్ కమ్ వైస్ కెప్టెన్ రిషభ్ పంత్.. టీమిండియాలోని రెండు స్థానాలపై క్లారిటీ ఇచ్చాడు. అందరూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్న నాలుగో నెంబర్లో ఎవరు బ్యాటింగ్ చేయనున్నారో తెలిపాడు. జట్టు కెప్టెన్ శుభమాన్ గిల్ ఈ స్థానంలో బ్యాటింగ్ కు వస్తాడని పేర్కొన్నాడు. ఒకప్పుడు సచిన్ టెండూల్కర్, ఆ తర్వాత విరాట్ కోహ్లీ ఈ స్థానంలో బ్యాటింగ్ కి దిగి పరుగుల వరద పారించారు. ఆ స్థానానికే ఒక వన్నె తెచ్చారు. అలాంటి స్థానంలో కెప్టెన్ గిల్ బ్యాటింగ్ కు వస్తాడని తెలిపాడు. ఇక తన రెగ్యులర్ స్థానమైన ఐదో నెంబర్లోనే బ్యాటింగ్ కు దిగుతానని పంత్ చెప్పుకొచ్చాడు. ఇక ఈ సిరీస్ లో అన్ని రంగాల్లో తన ప్రతిభ చాటాలని భావిస్తున్నట్లు తెలిపాడు. ముఖ్యంగా బ్యాటింగ్, వికెట్ కీపింగ్ తోపాటు ఫీల్డింగ్ లోనూ రాణించాలని భావిస్తున్నట్లు తెలిపాడు. ప్రతి మ్యాచ్ కు ముందు తను ఇలాగే భావిస్తానని, అందులో ఎలాంటి మార్పులేదని పేర్కొన్నాడు. కెప్టెన్ గిల్ తో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, ఆఫ్ ఫీల్డ్ లోనూ తాము సరదాగా ఉంటామని వ్యాఖ్యానించాడు. ఎల్లప్పుడూ సన్నిహితంగా ఉంటేనే, అది ఫీల్డ్ లోనూ ప్రతి ఫలిస్తుందని పేర్కొన్నాడు. ఇప్పటివరకు గిల్ నెం.3లో బ్యాటింగ్ చేసేవాడు. అతను ఆ స్థానాన్ని ఖాళీ చేయడంతో ఎవరు ఆడతారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిపోయింది. అయితే అనుభవం కల అభిమన్యు ఈశ్వరన్ లేదా యువ సంచలనం సాయి సుదర్శన్ లో ఎవరిని ఈ స్థానంలో ఆడిస్తారనేదానిపై స్పష్టత లేదు. ఈ విషయంపై టాస్ వేశాక స్పష్టత వస్తుందని తెలుస్తోంది. నెం.3లో ఎవరు ఆడతారు అనేది తనకు తెలియదని , దీనిపై చర్చలు జరుగుతున్నట్లు పంత్ పేర్కొన్నాడు. ఇక ఈనెల 20 నుంచి లీడ్స్ లో ప్రారంభమయ్యే తొలి టెస్టుకు ఇప్పటికే ఇంగ్లాండ్ ప్లేయింగ్ లెవన్ ను ప్రకటించింది. భారత్ కూడా తన జట్టు కూర్పుపై తుది కసరత్తు చేస్తోంది.



# చరిత్ర సృష్టించిన దివ్య దేశ్‌ముఖ్ బ్లిట్జ్ సెమీఫైనల్స్ లో సంచలన విజయం

భారత యువ గ్రాండ్‌మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్ చరిత్రసృష్టించింది. లండన్ వేదికగా జరుగుతున్న ఫిడే వరల్డ్ ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ టీమ్ ఛాంపియన్‌షిప్ 2025లో సంచలన విజయం సాధించింది. గురువారం జరిగిన బ్లిట్జ్ సెమీఫైనల్స్ రెండో లెగ్‌లో దివ్య దేశ్‌ముఖ్ వరల్డ్ నెంబర్ వన్ మహిళా చెస్ ప్లేయర్ హౌ యిఫాన్(చైనా)ను ఓడించింది. ఈ గెలుపుతో భారత చెస్ చరిత్రలో ఈ ఘనతను అందుకున్న ప్లేయర్‌గా నిలిచింది. మొదటి లెగ్‌లో దివ్య యిఫాన్ చేతిలో ఓడిపోయినప్పటికీ, రెండవ లెగ్‌లో తెల్ల పావులతో అద్భుత విజయాన్నందుకుంది. ఈ ఛాంపియన్‌షిప్‌లో దివ్య ప్రాతినిధ్యం వహించిన టీమ్ ర్యాపిడ్ విభాగంలో రెండో స్థానంలో.. బ్లిట్జ్ విభాగంలో మూడో స్థానంలో నిలిచింది. వ్యక్తిగతంగా బ్లిట్జ్ ఫార్మాట్‌లో దివ్య ఆడిన ఎనిమిది గేమ్‌లలో ఆరు గెలిచి, ఒక డ్రా చేసుకుని, ఒకే ఒక ఓటమిని చవిచూసింది. హెక్సామైండ్ చెస్ క్లబ్ తరఫున దివ్యా పోటీ చేయగా.. హౌ యిఫాన్ డబ్ల్యూఆర్ చెస్ టీమ్ తరఫున బరిలోకి దిగింది. తాజా విజయంతో దివ్య దేశ్‌ముఖ్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఎక్స్ వేదికగా దివ్యను అభినందించారు. ఆమె విజయం ధైర్యానికి, పట్టుదలకు నిదర్శనమని, యువ చెస్ క్రీడాకారులకు ప్రేరణనిస్తుందని ట్వీట్ చేశారు. నాగ్‌పూర్‌కు చెందిన దివ్య దేశ్‌ముఖ్, అంతర్జాతీయ మాస్టర్ ఉమెన్ గ్రాండ్‌మాస్టర్ () టైటిల్స్ గెలిచింది. ఆమె ఇప్పటికే ఒలింపియాడ్, ఆసియా ఛాంపియన్‌షిప్, వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌షిప్స్‌లో పతకాలను సాధించింది.19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్.. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జన్మించింది. ఆమె తల్లిదండ్రులు జితేంద్ర దేశ్‌ముఖ్, నమ్రత దేశ్‌ముఖ్‌లు వైద్యులు. చిన్న వయసులోనే చెస్ పట్ల ఆసక్తి కనబరిచిన దివ్య, ఐదేళ్ల వయసులోనే ప్రాక్టీస్ మొదలుపెట్టింది. ఆమె తండ్రి నుంచి చెస్ ఓనమాలు నేర్చుకుంది.2020లో జరిగిన ఫిడే ఆన్‌లైన్ చెస్ ఒలింపియాడ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన భారత జట్టులో దివ్య దేశ్‌ముఖ్ ఓ సభ్యురాలు. 2021లో భారత్ నుంచి 22వ ఉమెన్ గ్రాండ్‌మాస్టర్‌గా గుర్తింపు సాధించింది. 2022లో మహిళల ఇండియన్ చెస్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. 2022 చెస్ ఒలింపియాడ్‌లో వ్యక్తిగత విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించింది. 2023లో కజకిస్తాన్‌లోని అల్మాటిలో జరిగిన ఆసియా మహిళల చెస్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. 2024లో మహిళల అండర్-20 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ను (వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌షిప్) గెలుచుకుంది.

# బెన్ స్టోక్స్ పునరాగమనం

## తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు ప్రకటన



ఇండియాతో ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్టుకు ప్లేయింగ్ లెవన్ ను అనౌన్స్ చేసింది. మ్యాచ్ కు రెండు రోజులు ముందుగానే తుది జట్టును ప్రకటించి, ముందంజలో నిలిచింది. అందరి అంచనాలకు తగినట్లుగానే ఈ తుదిజట్టు ఉండటం విశేషం. ఇక రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ చాలా కాలం తర్వాత పునరాగమనం చేశాడు. అతను రావడంతో జట్టులో సమతూకం వచ్చింది. ఇక జట్టు విషయానికొస్తే ఓపెనర్లుగా విధ్వంసక ప్లేయర్లు జాక్ క్రాలీ, బెన్ డకెట్ ఆడతారు. వీరిద్దరూ ఇటివల సూపర్ ఫామ్ లో ఉన్నారు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన నాలుగు రోజుల టెస్టులో మంచి భాగస్వామ్యాలతో మ్యాచ్ ను మలుపు తిప్పారు. ముఖ్యంగా డకెట్.. అటు వైట్ బాల్ తో పాటు, ఇటు రెడ్ బాల్ తో నూ ఆకట్టుకుంటున్నాడు. క్రాలీ కూడా పెద్ద ఇన్నింగ్స్ ఆడతాడనే తన పేరును నిలబెట్టుకుంటున్నారు. వీరిద్దరూ ఓపెనింగ్ లో మంచి భాగస్వామ్యం అందించాలని టీమ్ మేనేజ్మెంట్ కోరుకొంటోంది. నెం.3లో ఒల్లీ పోప్, ఆ తర్వాత వరుసగా మాజీ కెప్టెన్ జో రూట్, హేరీ బ్రూక్, బెన్ స్టోక్స్, జామీ స్మిత్ బరిలోకి దిగుతారు. నిజానికి నెం.3లో ఆర్సీబీ స్టార్ జాకబ్ బెతెల్ కు అవకాశం కల్పించాలని భావించినా, అనుభవానికి పెద్ద పీట వేస్తూ, పోప్ ను ఆడిస్తున్నారు. ఇక నాలుగో నెంబర్లో దిగ్గజ ప్లేయర్ రూట్ ఆడుతున్నాడు. తను కూడా సూపర్ ఫామ్ లో ఉన్నాడు. గతనెలలో జింబాబ్వేపై మంచి ప్రదర్శన కనబర్చాడు. ఆ తర్వాత బ్రూక్ కూడా సత్తా చాటాలని భావిస్తున్నాడు. టెస్టులను కూడా టీ20 తరహాలో ఆడే బ్రూక్.. సొంతగడ్డపై తన పదును చూపించాలని భావిస్తున్నాడు. స్టోక్స్ తిరిగి రావడంతో అటు మిడిలార్డర్ బ్యాటర్ గానూ, ఇటు ఐదో బౌలర్ గానూ సేవలందించగలడు. తన రాక ఇంగ్లాండ్ కి ఎంతో పెద్ద ప్లస్ పాయింట్. ఆ తర్వాత జేమీ స్మిత్ ..వికెట్ కీపర్ బ్యాటర్ గా సేవలందించనున్నాడు. వైట్ బాల్ క్రికెట్లో డకెట్ తో కలిసి ఓపెనింగ్ చేసిన స్మిత్.. టెస్టుల్లో మాత్రం ఏడో స్థానంలో బరిలోకి దిగుతాడు. ఇక ఆల్ రౌండర్ క్రిస్ వోక్స్ అందుబాటులోకి రావడంతో బ్యాటింగ్ లో డెప్త్ పెరిగింది. గాయం కారణంగా డిసెంబర్ నుంచి ఆటకు దూరమైన వోక్స్ తిరిగి జట్టులోకి వచ్చాడు. పేసర్లుగా బైడెన్ కార్స్, జోష్ట టంగ్ బరిలోకి దిగుతారు. ఇక ఏకైక స్పిన్నర్ గా షోయబ్ బషీర్ ఆడతాడు. గాయాలతో రెగ్యులర్ పేసర్లు జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్ దూరం కావడం ఇంగ్లాండ్ కు కాస్త మైనస్ పాయింట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు.

భారత్ తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ ప్లేయింగ్ లెవన్:

స్టోక్స్ (కెప్టెన్), డకెట్, క్రాలీ, పోప్, రూట్, బ్రూక్, స్మిత్, వోక్స్, టంగ్, కార్స్, బషీర్.

# సన్‌రైజర్స్ జట్టులో కీలక మార్పులు!

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్) తీవ్రంగా నిరాశపర్చింది. డిఫెండింగ్ రన్నరప్‌గా భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే ఇంటిదారిపట్టింది. తమకే సాధ్యమైన విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ సీజన్‌ను ప్రారంభించిన సన్‌రైజర్స్.. అనూహ్యంగా వరుస పరాజయాలతో చతికిలపడింది. చివర్లో పుంజుకొని హ్యాట్రిక్ విజయంతో ఈ సీజన్‌ను ముగించింది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 6 గెలవడంతో పాటు ఓ మ్యాచ్ రద్దవ్వడంతో 13 పాయింట్స్ సొంతం చేసుకొని 6వ స్థానంతో సరిపెట్టుకుంది.మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, ట్రావిస్ హెడ్, ప్యాట్ కమిన్స్, జీషన్ అన్సారీలు అంచనాలకు తగ్గట్లు ఆడలేకపోయారు. ముఖ్యంగా మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి వైఫల్యం సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో వచ్చే ఏడాదికి సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కీలక మార్పులు చేసే అవకాశం ఉంది. జట్టు బలహీనతలను అధిగమించేందుకు భారంగా మారిన ఆటగాళ్లను వేలంలోకి వదిలేసే ఛాన్స్ ఉంది.స్పెషలిస్ట్ స్పిన్నర్ కోటాలో రూ. 2.40 కోట్లకు కొనుగోలు చేసిన ఆడమ్ జంపా ఆరంభంలోనే గాయంతో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అతని గైర్హాజరీ సన్‌రైజర్స్ విజయవకాశాలపై ప్రభావం చూపింది. అతను ఈ సీజన్‌లో 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 2 వికెట్లు పడగొట్టాడు. ఓవర్‌సీస్ ప్లేయర్ అయిన జంపాను వదిలేసి ఐపీఎల్ 2026 మినీవేలంలో దేశవాళీ స్పిన్నర్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ తీసుకునే అవకాశం ఉంది.మరో స్పెషలిస్ట్ స్పిన్నర్ రాహుల్ చాహర్ కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ కొంపముంచాడు. రూ. 3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన చాహర్ పేలవ ఫామ్‌తో తుది జట్టులో చోటే దక్కించుకోలేకపోయాడు. ఒకే ఒక్క మ్యాచ్ ఆడి ఒక్క ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. అతని వైఫల్యం కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ అవకాశాలను దెబ్బతీసింది. రాహుల్ చాహర్‌ను కూడా ఆరెంజ్ ఆర్మీ వదులుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు రాహుల్ చాహర్ దేశవాళీ ప్రదర్శనపై ఈ నిర్ణయం ఆధారపడి ఉంటుంది. మూడో స్పెషలిస్ట్ స్పిన్నర్ జీషన్ అన్సారీ తన తొలి మ్యాచ్‌లోనే మూడు వికెట్లు తీసి ఆశలు రేకెత్తించాడు. కానీ ఆ తర్వాత ఆ జోరును కొనసాగించలేకపోయాడు. 10 మ్యాచ్‌ల్లో 9.84 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. అతని వైఫల్యం కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ కొంపముంచింది. అయితే రూ. 40 లక్షలకే జీషన్ అన్సారీని కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. రిలీజ్ చేసే ముందు అతని ఫామ్‌ను పరిగణలోకి తీసుకునే ఛాన్స్ ఉంది.%జ%ఫినిషర్‌గా జట్టుకు ఉపయోగపడుతాడని భావించి రూ.3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన అభినవ్ మనోహర్ కూడా దారుణంగా విఫలమయ్యాడు. ఆరంభంలో వరుస మ్యాచ్‌ల్లో అవకాశం కల్పించినా అతను సద్వినియోగం చేసుకోలేకపోయాడు. 8 మ్యాచ్‌ల్లో 12.20 స్ట్రైకరేట్‌తో 61 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో భారత బ్యాటర్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ తీసుకునే అవకాశం ఉంది.

ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో మహమ్మద్ షమీని రూ. 10 కోట్ల భారీ ధరకు సన్‌రైజర్స్ హైదరాబాద్ కొనుగోలు చేసింది. షమీ కోసం సుదీర్ఘ కాలంగా జట్టుకు ఆడిన భువనేశ్వర్ కుమార్‌ను కూడా వదులుకుంది. కానీ షమీ ఈ సీజన్‌లో తీవ్రంగా నిరాశపరిచాడు. 9 మ్యాచ్‌లు ఆడి 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. వరుస అవకాశాలు ఇచ్చినా షమీ ప్రదర్శన మెరుగవ్వకపోవడంతో అతన్ని తుది జట్టు నుంచి తప్పించి బెంచ్‌కే పరిమితం చేశారు. షమీ లేని 5 మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ మూడు విజయాలు నమోదు చేసింది. పైగా షమీ వయసు కూడా పైబడటంతో అతన్ని వదిలేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఫ్లాట్‌గా ఉండే ఉప్పల్ వికెట్‌పై షమీ ప్రభావం చూపలేకపోతున్నాడు.





# 8 వసంతాలతో లక్ పరీక్షించుకోనున్న కేరళ కుట్టి

మలయాళ ఇండస్ట్రీ నుండి ఎంతో మంది ముద్దుగుమ్మలు టాలీవుడ్‌లో తమ లక్ పరీక్షించుకునేందుకు వస్తుంటారు. అలా వచ్చిన మరో ముద్దుగుమ్మ అనంతిక సనిల్ కుమార్. 15 ఏళ్లకే యాక్టింగ్ కెరీర్‌లోకి అడుగుపెట్టింది ఈ కేరళ కుట్టీ. బేసికల్లీ క్లాసిక్ డ్యాన్సర్. యాక్టింగ్ పై ప్యాషన్‌తో నటనవైపు అడుగులేసిన అనంతిక రాజమండ్రి రోజ్ మిల్క్ చిత్రంతో టాలీవుడ్ తెరంగేట్రం చేసింది. మ్యాడ్‌లో నార్నే నితిన్‌కు జోడీగా నటించి బ్లాక్ బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. కానీ ఆ ఆనందాన్ని మిగల్చేదు తమిళ ఇండస్ట్రీ. కోలీవుడ్‌లో నటించిన రెండు చిత్రాలు రైడ్, లాల్ సలామ్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడ్డాయి. దీంతో కెరీర్ డైలామాలో పడిపోతున్న టైంలో వచ్చిందే 8 వసంతాలు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న 8 వసంతాలు మరికొన్ని గంటల్లో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతోంది. పొయెటిక్, ఫీల్ గుడ్ మూవీగా తీసుకు వస్తున్న ఈ సినిమా కథ ఆమె చుట్టూనే తిరుగుతోంది. అయితే కుబేరకు పోటీగా రాబోతుంది. స్టార్ హీరోలకే థియేటర్లకు రావడం కష్టమౌతున్న ఈ టైంలో ఓ ఉమెన్ సెంట్రిక్ అండ్ లవ్ స్టోరీతో వస్తున్నసినిమా కోసం థియేటర్లకు వస్తారా అన్న డౌట్ వస్తోంది.



# 21న కన్నప్ప ప్రీ రిలీజ్ ఈవెంట్

మంచు విష్ణు హీరోగా, ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'కన్నప్ప'. జూన్ 27న విడుదల కాబోతున్న ఈ భారీ చిత్రంలో పలువురు స్టార్ అందరు భాగం అవుతున్నారు. కానీ ప్రేక్షకులను థియేటర్లకు రపించేది మాత్రం ప్రభాస్ ఒక్కరే అన్నది ఇండస్ట్రీలో స్పష్టంగా వినిపిస్తున్న మాట. ఈ విషయాన్ని విష్ణు కూడా బాగా తెలుసుకున్నారు. అందుకే సినిమా ట్రైలర్‌లో ప్రభాస్‌కి ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఇచ్చేలా ప్లాన్ చేశారు. ఈ చిత్రంలో ప్రభాస్ పాత్ర సుమారు అరగంట పాటు ఉండనుందని, ఇది తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచే సినిమా అవుతుందని ప్రభాస్ కూడా ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అయితే తాజాగా ఈ మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు సంబందించిన వార్త వైరల్ అవుతుంది. జూన్ 21న హైదరాబాద్‌లో సాయంత్రం 6 గంటలకు ఈ ప్రీ-రిలీజ్ వేడుక ఘనంగా జరగనుంది. ఇందులో నటించిన స్టార్ అందరితో పాటు మిగతా టీమ్ మొత్తం హాజరు కానుంది. కానీ ప్రభాస్ హాజరవుతాడా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఇక ప్రభాస్ కూడా హాజరైతే ఈ ఈవెంట్‌కి మరింత జోష్ వస్తుందని అందరూ ఆశిస్తున్నారు. ఇప్పటికే మోహన్ బాబు వ్యక్తిగతంగా ఫోన్ చేసి ప్రభాస్‌ను ఆహ్వానించాడట. మరి చూదాం డార్లింగ్ వస్తారో రారో..

# నేరుగా ఓటిటిలోకి ఉప్పుకప్పరంబు




ఇండస్ట్రీలో కొన్ని కలయికలను అసలు ఎవరూ ఊహించలేం. అలాంటి కలయికల్లో ఒకటి సుహాస్, కీర్తి సురేష్ . వీరిద్దరి కాంబోలో 'ఉప్పు కప్పురంబు' అనే సినిమా తేరకెక్కిన్న సంగతి తెలిసిందే. అని. ఐ. వి శశి దర్శకత్వంలో ఈ సినిమాకు వసంత్ మరళీ కృష్ణ కథ అందించగా, ఎల్లనార్ ఫిల్మ్స్ ప్రై. లి బ్యానర్ పై రాధికా లావు నిర్మిస్తున్నారు. 90ల బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ సినిమాలో సెటైర్, కామెడీతో పాటూ ఓ సామాజిక సమస్య గురించి కూడా ప్రస్తావించినట్టు మేకర్స్ తెలిపారు. ఈ సినిమా ఆహ్లాదకరంగా, సెటైరికల్ గా ఉంటూనే ఆడియన్స్ ను ఎంతో ఆలోచింపచేసేదిగా ఉండనుందట.కాగా ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓటీటీ రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేశారు మేకర్స్ .. 'ఉప్పు కప్పురంబు' సినిమా జులై 4 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 240కు పైగా దేశాల్లో ప్రైమ్ వీడియోలో స్పెషల్ గా ప్రీమియర్ కానున్నట్టు తెలిపారు. తెలుగులో రిలీజ్ కానున్న ఈ సినిమా తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో డబ్బింగ్ తో అందుబాటులోకి రానుంది. అయితే ఇప్పటికే టీజర్ ఆకట్టుకోగా..తాజాగా ఈ మూవీ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. కాగా ట్రైలర్ గనుక పరిశీలిస్తే.. ఊరి స్మశానంలో ఇంకా కేవలం నలుగురికి మాత్రమో చోటు ఉంటుంది. ఊరి పెద్దగా అధికారంలోకి వచ్చిన కీర్తి సురేష్ దాని ఎలా సాల్వ్ చేసింది? అనేది స్టోరి. కాగా విలేజ్ డ్రాప్ లో పూర్తి ఎంటర్ ట్రైనింగ్ మూవీ గా వస్తున్న ఈ మూవీలో కీర్తి లుక్ మొత్తం మార్చేసింది. చాలా రోజులకు బాబుమోహాన్ మంచి కం బ్యాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సుహాస్ కూడా మంచి కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు. టోటల్ గా ట్రైలర్ మాత్రం కాస్త కన్ఫ్యూజన్ గాను ఇటు ఎంట్టంల్గ÷నింగ్ గాను ఆకట్టుకుంది.

# పెద్ది సినిమా నుంచి మరో లుక్ విడుదల

రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పెద్ది'. ఇప్పటికే భారీ హైప్‌ను సెట్ చేసుకున్న ఈ ప్రాజెక్ట్ లో చాలామంది క్రేజీ స్టార్‌లు భాగమవుతున్నారు. వారిలో ఓటిటిలో సంచలనంగా నిలిచిన 'మిర్జాపూర్' సిరీస్ ఫేమ్.. మున్నా భయ్యా అంటేనే గుర్తుకు వచ్చే దివ్యేంద్ర శర్మ కూడా ఉన్నారు.ఈ సినిమాలో దివ్యేంద్ర శర్మ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇటీవల విడుదలైన అతడి ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి స్పందన రాబట్టింది. తాజాగా మేకర్స్ మున్నా భయ్యా పుట్టినరోజు సందర్భంగా మరో స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో దివ్యేంద్ర క్రికెట్ బాల్ పట్టుకుని మాస్ లుక్‌లో పవర్‌ఫుల్ అవతారంలో కనిపిస్తున్నాడు. కాగా అతను ఈ సినిమాలో 'రామ్ బుజ్జి' అనే పాత్రలో కనిపించనున్నారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికి ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతుండగా ఫ్యాన్స్‌లో హైప్ పెంచేస్తోంది. ఈ భారీ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న గ్రాండ్‌గా విడుదల కానుంది.




# ఆ క్షణం చాలా ప్రత్యేకం...

## ప్రభాస్ పై మాళవిక మోహనన్ ప్రశంసల వర్షం!

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా, విలక్షణ దర్శకుడు మారుతి రూపొందిస్తున్న హారర్ ఫాంటసీ చిత్రం 'ది రాజాసాబ్'. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నటిస్తున్న ముగ్గురు హీరోయిన్లలో ఒకరైన మాళవిక మోహనన్, ప్రభాస్‌తో తన తొలి పరిచయం గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఇటీవల తన అభిమానులతో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ముచ్చటించిన ఆమె, పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు.'ది రాజాసాబ్' సినిమా సెట్స్‌లో మీకు బాగా నచ్చిన సందర్భం ఏంటి అని ఒక అభిమాని అడిగిన ప్రశ్నకు మాళవిక స్పందిస్తూ, "ప్రస్తుతం మేమంతా 'ది రాజాసాబ్' టీజర్ సృష్టించిన ఉత్సాహంలో ఉన్నాం కాబట్టి ముందుగా ఈ ప్రశ్నకు సమాధానం చెబుతాను. మా సినిమా సెట్స్‌లో ప్రభాస్ గారిని మొదటిసారి కలిసిన క్షణం నాకెంతో ప్రత్యేకమైనది" అని తెలిపారు.ఆమె ఇంకా మాట్లాడుతూ, "నేను వేరే సినిమా షూటింగ్ ముగించుకుని, అసలు నిద్ర లేకుండానే హైదరాబాద్ వచ్చాను. అప్పుడు చాలా అలసిపోయి, నీరసంగా ఉన్నాను. కానీ, ప్రభాస్ గారిని చూడగానే నాలో ఎక్కడలేని ఉత్సాహం వచ్చింది! ఆయన చాలా ఆకర్షణీయంగా, ఆప్యాయంగా, ఆత్మీయంగా పలకరించారు. అంతేకాదు, ఆయన అద్భుతమైన సంభాషణా చతురుడు కూడా!" అని ప్రభాస్‌పై ప్రశంసలు కురిపించారు.ఆసక్తికరంగా, 'ది రాజాసాబ్' చిత్రాన్ని భారతదేశంలోనే అతిపెద్ద హారర్-ఫాంటసీ సెట్‌లో చిత్రీకరించారు. ఈ సినిమా కోసం రహస్యాలు, భయంకరమైన నిశ్శబ్దంతో కూడిన ఒక భారీ పురాతన భవంతిని నిర్మించారు. ఇటీవల విడుదలైన సినిమా టీజర్‌లో ప్రభాస్ రెండు విభిన్నమైన లుక్స్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్, మాళవిక మోహనన్‌లతో పాటు సంజయ్ దత్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ వంటి ప్రముఖ నటీనటులు కూడా నటిస్తున్నారు. వీరంతా ఈ పురాతన భవంతి కథకు మరింత మిస్టరీని జోడిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. 'ది రాజాసాబ్' ఈ ఏడాది డిసెంబర్ 5న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా ఎంటర్‌టైనర్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి కార్తీక్ పళని సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సౌత్ ఇండియాలోని ప్రముఖ సంగీత దర్శకుల్లో ఒకరైన థమన్ సంగీతం సమకూరుస్తున్నారు.



# శరవేగంగా 'మెగా157' షూటింగ్... ముస్సోరీ షెడ్యూల్ పూర్తి

మెగాస్టార్ చిరంజీవి తన 157వ సినిమా చిత్రీకరణలో జోరు చూపిస్తున్నారు. ప్రస్తుతం 'మెగా 157' వర్కింగ్ టైటిల్‌తో సెట్స్ మీదున్న ఈ సినిమాకు సంబంధించి ఓ కీలక అప్‌డేట్ అందింది. ముస్సోరీలోని సుందరమైన ప్రదేశాలలో జరుగుతున్న రెండవ షెడ్యూల్ విజయవంతంగా పూర్తయినట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. దీంతో సినిమా మరో ముఖ్యమైన ఘట్టాన్ని పూర్తి చేసుకుంది.




ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి ఈ చిత్రాన్ని పూర్తిస్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. ముస్సోరీ షెడ్యూల్‌లో చిరంజీవితో పాటు ఇతర ప్రధాన తారాగణంపై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇటీవలే నయనతార కూడా ఈ షెడ్యూల్‌లో పాలుపంచుకున్నారు. హీరో, హీరోయిన్లపై కొన్ని ముఖ్యమైన సన్నివేశాలతో పాటు, ఓ ప్రత్యేక గీతాన్ని కూడా ఇక్కడ చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ముస్సోరీ షెడ్యూల్ పూర్తి కావడంతో, తదుపరి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రారంభించేందుకు చిత్ర బృందం సన్నద్ధమవుతోంది. "2026 సంక్రాంతికి మెగా 157తో వినోదం పంచడానికి సిద్ధంగా ఉన్నాం. తదుపరి షెడ్యూల్‌ను ఉత్సాహంగా ప్రారంభించేందుకు ఎదురుచూస్తున్నాం" అని దర్శకుడు అనిల్ రావిపూడి సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.ఈ సినిమాలో చిరంజీవి ద్విపాత్రాభినయం చేయనున్నారనే వార్తలు టాలీవుడ్‌లో చక్కర్లు కొడుతున్నాయి. ఒక పాత్ర పాత చిరంజీవిని గుర్తు చేసేలా ఉంటే, మరో పాత్ర పూర్తి యాక్షన్ మోడ్‌లో ఉంటుందని ప్రచారం జరుగుతోంది. అయితే, దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. దర్శకుడు అనిల్ రావిపూడి, చిరంజీవి పాత్ర పేరును 'శివ శంకర్ వర ప్రసాద్'గా ఖరారు చేసినట్లు కూడా వార్తలు వస్తున్నాయి.గత కొన్నేళ్లుగా యాక్షన్ డ్రామాలు చేస్తున్న చిరంజీవి, ఈసారి పూర్తిస్థాయి హాస్యంతో ప్రేక్షకులను అలరించనుండటం విశేషం. 'ఎఫ్3' సినిమా విజయంతో మంచి ఊపు మీదున్న అనిల్ రావిపూడి, ఈ సినిమాతో మరో బ్లాక్‌బస్టర్ కొట్టాలని పట్టుదలగా పనిచేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. మెగా అభిమానులతో పాటు, సాధారణ ప్రేక్షకులు కూడా ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2026 సంక్రాంతికి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613